# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 7-5-2022 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 226 | పేజీలు:4 | వెల: రూ.1/-


## ఎన్ కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం

జమ్ముకశ్మీర్, మే 6: రాష్ట్రం అనంతనాగ్ జిల్లా పహల్గాం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు ముష్కరులు హతమయ్యారు. అక్కడ ముష్కరులు నక్కి ఉన్నారని పక్కా సమాచారంతో ఆ ప్రాంతంలో బలగాలు నిర్వహించిన తనిఖీలు నిర్వహించాయి. వీరిని చూసి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రసంస్థకు చెందిన ముగ్గురు ముష్కరులను బలగాలు మట్టుబెట్టాయి. వీరిలో అశ్రఫ్ మోల్వి అనే పాత తీవ్రవాది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో జరిగిన ఎన్‌కౌంటర్ తమకు అతిపెద్ద విజయమని కశ్మీర్ ఐజీపీ విజయ్ కుమార్ తెలిపారు.

## డ్రగ్స్ వినియోగదారులపై నిరంతర నిఘా: సీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్, మే 6: డ్రగ్స్ కేసులు పట్టుబడిన వారికోసం కొత్త కౌన్సెలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. డ్రగ్స్ వినియోగదారులపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని చెప్పారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని బహదూర్‌పురాలో డ్రగ్స్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను సీవీ ఆనంద్ మీడియా ముందు ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిందితుల నుంచి 225 గ్రాముల బ్రౌన్‌షుగర్, 28 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ముఠాలోని నలుగురిని అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. ప్రధాన నిందితుడు షాజాద్ సయ్యద్ గతంలో ముంబై డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యాడని వెల్లడించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వరుసగా డ్రగ్స్ దొరుకుతున్నాయని సీవీ ఆనంద్ అన్నారు. ఆఫ్రికా దేశాల నుంచి ఇక్కడికి తీసుకొస్తున్నారని చెప్పారు. ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక్కడికి వచ్చిన మత్తుమందును ముంబై, ఢిల్లీకి తరలిస్తున్నారని వెల్లడించారు. గత 10 ఏండ్లలో దేశంలో 70 శాతం డ్రగ్స్ వాడకం పెరిగిందని ఎన్సీబీ చెబుతున్నదని చెప్పారు. ఎన్సీబీ, డీఆర్ఐ, ఈడీ, కస్టమ్స్, సీఐ సీఈఎల్ఎల్, సీఐఎస్ఎఫ్ కలిసి పనిచేస్తే డ్రగ్స్ రాకెట్‌ను నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.

డ్రగ్స్ వినియోగదారులపై నిరంతరం నిఘా ఉంచుతామని సీపీ చెప్పారు. డ్రగ్స్ వాడేవారికి రక్త, యూరిన్ పరీక్షలు చేస్తామన్నారు. వారానికి ఒకసారి వారి అనుమతితోనే పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు 300 మందికి పైగా డ్రగ్స్ వినియోగదారులకు పరీక్షలు చేశామని వెల్లడించారు. డ్రగ్స్ వినియోగదారులను కట్టడి చేసేందుకే కొత్త కౌన్సెలింగ్ విధానం తీసుకొచ్చామని తెలిపారు.

## మాజీ మంత్రి బొజ్జల కన్నుమూత



అమరావతి, మే 6: టీడీపీ సీనియర్‌నాయకుడు, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(72) గుండెపోటుతో మృతి చెందారు. ఏపీలోని చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి 4 సార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేర్కొందిన బొజ్జల చంద్రబాబు హయాంలో మంత్రిగా పనిచేశారు. ఇవాళ అస్వస్థతకు గురై అపస్మారక స్థితికి వెళ్లడంతో ఆయన్ను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని హుటాహుటిన అపోలో చేర్పించారు. ఆస్పత్రిలో డాక్టర్లు సీపీఆర్ ద్వారా చికిత్స అందించినప్పటికి ఆయన తుదిశ్వాస విడిచారు.

### మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మృతిపట్ల సీఎం కేసీఆర్ సంతాపం

టీడీపీ సీనియర్‌నాయకుడు, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(72) గుండెపోటుతో మృతి చెందిన సగతి తెలిసిందే. ఏపీలోని చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి 4 సార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. బొజ్జల రామకృష్ణారెడ్డి మృతిపట్ల తెలంగాణ సీఎం కేసీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ హయాంలో తనతో పాటు కలిసి పనిచేసిన రాజకీయ సహచరున్ని, ఆత్మీయ మిత్రున్ని కోల్పోయానని సీఎం కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత, అనారోగ్యంతో బాధపడుతున్న బొజ్జలను ఆయన నివాసానికెళ్లి పరామర్శించిన జ్ఞాపకాలను కేసీఆర్ స్మరించుకున్నారు. బొజ్జల మరణం పట్ల ఆవేదన చెందిన సీఎం కేసీఆర్.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి.. కూతురును చూడ్డానికి వెళ్తుండగా యాక్సిడెంట్

అమరావతి, మే 6: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని మండలంలో జరిగింది. ఆలూరు మండలం హత్తిబెళగల్ గ్రామానికి చెందిన లక్ష్మి( 40) శుక్రవారం ఉదయం తన కూతురుని చూడడానికి దొడ్డి బెలగల్ గ్రామానికి తన కుమారుడు శ్రీనివాసులుతో మోటార్ వేహికల్‌పై బయలుదేరింది. ధనాపురం గ్రామం సమీపంలో బైక్ అదుపుతప్పి లక్ష్మి కింద పడిపోయింది. తీవ్రగాయాలతో ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, చికిత్స పొందుతూ చనిపోయినట్టు డాక్టర్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ తీరుగ సినిమా తెరపై
హీరోయినుగా నటించి హేమాంచితమౌ
తారగ ఖ్యాతిని బొందగ
నీరాజన మిడెద 'నశ్వనీ భావే'కును!!

( మే 7 నటి అశ్వినీభావే పుట్టిన రోజు..)

–రాధశ్రీ



సెల్: 9494481210

## పట్టుదలతో శ్రమించి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి- మంత్రి తలసాని

హైదరాబాద్, మే 6: పట్టుదలతో శ్రమించి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో నార్త్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ ను మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. కోచింగ్ కోసం భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 80 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.అందులో భాగంగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి, 16 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని చెప్పారు.



కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు పోలీసు శాఖ అధికారులు కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింతగా శ్రమించి మీ కలను నిజం చేసుకోవాలని ఆకాక్షించారు. ప్రభుత్వ ఉద్యోగి అంటే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, మీరు ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక అయితే మీతో పాటు మీ తల్లిదండ్రులు, మీ కుటుంబ సభ్యులకు కూడా గౌరవం లభిస్తుందని అన్నారు. గతంలో కొద్దో గొప్పో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరిగేదని, అందులో కూడా పలుకుబడి కలిగిన వారికే లభించేవని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రూప్ 1, గ్రూప్ 2, పోలీస్ ూఎ, కానిస్టేబుల్, ఎక్సైజ్ తదితర శాఖలలో 80 వేల ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు.

పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. కోచింగ్ సెంటర్ వద్ద విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించేందుకు అన్నపూర్ణ భోజన కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. శిక్షణ కోసం వేలాది రూపాయల ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడే పరిస్థితి ని దృష్టిలో ఉంచుకొని ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని గొప్పలు చెప్పి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తుందని విమర్శించారు. పోలీసు శాఖను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం అనేక ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు.

సంఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొనేందుకు వాహనాలను అందజేసిందని, పోలీసు స్టేషన్ భవనాలను ఎంతో ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను మంత్రి శ్రీనివాస్ యాదవ్ నార్త్ జోన్ ఆఅఖ చందన దీప్తి ఇతర పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ఆఅఖ చందన దీప్తి, అడిషనల్ ఆఅఖ వెంకటేశ్వర్లు, ంఅఖ లు నరేష్ రెడ్డి, రమేష్, సుధీర్, రవి శంకర్, శ్యామ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది శివ శంకర్ రెడ్డి, శేఖర్, పలువురు అఎ లు, ూఎ లు పాల్గొన్నారు.

## విదేశీ వస్తువుల బానిసత్వం నుంచి బయటపడండి : ప్రధాన మంత్రి నరేంద్ర

న్యూఢిల్లీ, మే 6: విదేశీ వస్తువుల పట్ల బానిసత్వ వైఖరిని విడనాడాలని, ఎనిటతిజీలో తయారైన వస్తువులను స్వీకరించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చెప్పారు. స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్టార్టప్‌ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు.

జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఏమీూ అనీనినివబి 2022 బిజినెస్ మీట్‌ను వీడియో లింక్ ద్వారా శుక్రవారం ప్రారంభించిన అనణతరం మోదీ మాట్లాడుతూ, నేడు మన దేశం సాధ్యమైనంత వరకు ప్రతిభ, వ్యాపారం, సాంకేతిక పరిజ్ఞానాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. భారత దేశంలో బబిజీతీబి–బీజూ ఇఃబీశ్రీబిబీతీవ పెరిగిందన్నారు. మన దేశంలో ప్రతి రోజూ డజన్లకొద్దీ స్టార్టప్ కంపెనీలు నమోదవుతున్నాయన్నారు. వారానికి ఓ యూనికార్న్ ఏర్పడుతోందని చెప్పారు. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్నారు. ఎగుమతుల కోసం నూతన అవకాశాలను గుర్తించాలని కోరారు. ఈ అంశాలపై స్థానిక మార్కెట్లలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఉత్పత్తుల్లో లోపాలు ఉండకూడదని, పర్యావరణంపై ఎంతమాత్రం ప్రభావం చూపకూడదని చెప్పారు.

స్వయం సమృద్ధ భారత దేశం కోసమే తన ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇది దృఢ సంకల్పమని చెప్పారు. ప్రభుత్వ ప్రక్రియలు పారదర్శకంగా మారాయన్నారు. ప్రభుత్వానికి దృఢ నిశ్చయం, ప్రజల మద్దతు ఉంటే మార్పు అనివార్యమని తెలిపారు.

ఏమీూ యువ సభ్యులు సృజనశీలురని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలని, ప్రకృతి సేద్యంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. శూన్య వ్యయ బడ్జెట్‌తో ప్రకృతి సేద్యంలో పెట్టుబడులు పెట్టాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, సాగు సాంకేతిక పరిజ్ఞానం, సర్క్యులర్ ఎకానమీలలో మదుపు చేయాలని చెప్పారు. రీసైకిలింగ్, పునర్వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం, ఆరోగ్య సంరక్షణలపై దృష్టి సారించాలన్నారు.

ప్రభుత్వానికి సంబంధించిన ఉవఓ వ–ఎజీతీఎవబిజూశ్రీజీఇవ పోర్టల్‌లో దాదాపు 40 లక్షల మంది రిజిస్టర్ చేయించుకున్నారని, ఈ పోర్టల్‌ను అధ్యయనం చేయాలని ఏమీూ ప్రతినిధులను కోరారు. దీనిలో రిజిస్టర్ చేయించుకున్నవారిలో అత్యధికులు స్వయం సహాయక బృందాలు, చిన్నతరహా, మధ్య తరహా వ్యాపారవేత్తలేనని చెప్పారు. ఈ కొత్త విధానంపై ప్రజలకు నమ్మకం ఉందని చెప్పారు. మారుమూల గ్రామాల్లో నివసిస్తున్నవారు, చిన్న దుకాణదారులు, స్వయంసహాయక బృందాలు తమ ఉత్పత్తులను నేరుగా ప్రభుత్వానికి విక్రయించవచ్చునని తెలిపారు.

ప్రపంచం ఎంతో నమ్మకంతో, ఎన్నో ఆశలతో భారత దేశం వైపు చూస్తోందన్నారు. ఇది భారతీయులందరికీ గర్వకారణమని చెప్పారు. ప్రపంచ శాంతి, సౌభాగ్యాలు, ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళకు సంబంధించిన పరిష్కారాలు, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల బలోపేతం వంటివాటి కోసం భారత దేశం అనుసరిస్తున్న విధానాలను ప్రపంచం ఆమోదిస్తోందని చెప్పారు.

## 11న హైదరాబాద్‌లో 10 రేడియోలజీ ల్యాబ్స్ ప్రారంభం : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మే 6:హైదరాబాద్‌లోని బస్తీవాసులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుభవార్త వినిపించారు. టి దయాగ్నోస్టిక్స్, బస్తీ దవాఖానాలకు అనుబంధంగా హైదరాబాద్‌లో రేడియోలజీ ల్యాబ్స్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లో 10 రేడియోలజీ ల్యాబ్స్ ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. రేడియోలజీ ల్యాబ్‌ల్లో అల్ట్రా సౌండ్ పరీక్షలు, 2డీ ఎకో, ఎక్స్ రే, మెమోగ్రఫీ లాంటి పరీక్షలను బస్తీవాసులకు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మొత్తం 12 పెట్టాలని నిర్ణయించాం.. కానీ 10 పూర్తయ్యాయి. మరో 2 ల్యాబ్‌లను పదిహేను రోజుల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. టీ దయాగ్నోస్టిక్స్, బస్తీ దవాఖానాల ద్వారా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని హరీశ్‌రావు గుర్తు చేశారు.

కోఠి మెటర్నిటీ హాస్పిటల్‌లో నూతన బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఐసీయూ, లేబర్ రూమ్స్, బెడ్స్‌ను వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో రూ. 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్‌ను ఇవాళ ప్రారంభించుకున్నామని తెలిపారు.

కోఠిలోని ఈఎన్టీ హాస్పిటల్‌లో అవసరాలకు అనుగుణంగా రూ. 35 కోట్లతో అధునాతన భవనం కట్టేందుకు శంకుస్థాపన చేశామని చెప్పారు. ఈ భవనంలో 110 పడకలు, 8 ఆపరేషన్ థియేటర్లు, అధునాతన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈఎన్టీ హాస్పిటల్‌లో రూ. 2 కోట్ల 20 లక్షలతో సిటీ స్కాన్‌ను కూడా ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు.

### 12 నుంచి ఆస్పత్రుల్లో ఉచిత భోజన కార్యక్రమం ప్రారంభం

హైదరాబాద్‌లోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో మూడు పూటలా నాణ్యమైన ఉచిత భోజనం పెట్టేందుకు చర్యలు చేపట్టామని హరీశ్‌రావు తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. పేషెంట్స్ కు ఆస్పత్రి లోపల భోజనం పెడుతారు. వారి అటెండెన్స్‌కు ఆస్పత్రి వెలుపల భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచి రోగులను, వారి సహాయలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్స్‌తో పాటు వారి అటెండెన్స్‌కు షెల్టర్ హోమ్స్ కడుతున్నామని చెప్పారు.

### శానిటేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత..

మెటర్నీరికి సంబంధించి.. నిలోఫర్‌లో 8 యూనిట్స్, పేట్ల బురుజులో 8 యూనిట్స్ ఉన్నాయి. కోఠిలో కేవలం 2 యూనిట్స్ ఉన్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. పేట్లబురు జు, నిలోఫర్ నుంచి మరికొన్ని యూనిట్లను కోఠి హాస్పిటల్‌కు తరలిస్తామన్నారు.

శానిటేషన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఒక్కో బెడ్‌కు శానిటేషన్ కోసం ప్రతి నెలకు రూ. 5 వేల నుంచి రూ. 7500లకు పెంచామన్నారు. శానిటేషన్ కోసం ప్రతి సంవత్సరం రూ. 150 కోట్ల నుంచి 200 కోట్లు ఖర్చు పెడుతున్నామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతామని చెప్పారు. డైట్ కాంట్రాక్ట్ కూడా డబుల్ చేశామన్నారు.

వీటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రాబోయే 20 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### త్వరలోనే హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాల భర్తీ..

హైదరాబాద్‌కు నలువైపులా నాలుగు నూవర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జంట నగరాల ప్రజలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు ఈ ఆస్పత్రులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.

ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో తాత్కాలిక ప్రతిపాదికన పని చేసిన సిబ్బందికి ఈ భర్తీలో వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయించామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## బండి సంజయ్‌పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిప్పులు




హైదరాబాద్, మే 6:తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ పులి లాంటోడు.. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అన్నా.. కేసీఆర్‌కు తెలంగాణ అన్నా పంచ ప్రాణాలు.. కేసీఆర్‌ను ఎవ్వరూ ఓడించలేరు అని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని, మంత్రులను వాడు, వీడు అంటే నాలుక చీరేస్తాం అని బండి సంజయ్‌ను మంత్రి హెచ్చరించారు.

టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యేలు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, పట్నం నరేందర్ రెడ్డితో కలిసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పాదయాత్ర పేరిట పచ్చబడ్డ పాలమూరును విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తున్నారని మండపడ్డారు. మతం, కులం పేరిట రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

2000లో మూడు రాష్ట్రాలు ఇచ్చినప్పుడే తెలంగాణ ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పుట్టుక నుంచే బీజేపీ ఈ ప్రాంతం పై వివక్ష ప్రదర్శిస్తోందన్నారు. రాష్ట్రం రాగానే పోలవరానికి ఏడు మండలాలు, సీలేరు జల విద్యుత్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌కు బీజేపీ ప్రభుత్వం కట్టబెట్టిందని మంత్రి గుర్తు చేశారు.సిగ్గు, శరం, లజ్జ లేకుండా బీజేపీ నేతలు నిన్న పాలమూరు లో మాట్లాడారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. నత్తితో మాట్లాడుతున్న సంజయ్.. ఏం చెబుతు న్నాడో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. సంజయ్ ఓ లుచ్ఛా లాగా, వీధిరౌడీలా మాట్లాడుతున్నాడని నిప్పులు చెరిగారు. ఆయనకు బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చిన వాడేవడో అని విమర్శించారు. సీఎం, మంత్రులను పట్టుకుని వాడు వీడు అంటావారా సంజయ్.. ఎవడివిరా నీవు, నీకెవడ్రా సంస్కారం నేర్పింది అని దుమ్మెదులిపారు.

నిన్న పాలమూరు సభలో జేపీ నడ్డా కాళేశ్వరం సభపై అవగాహన లేకుండా మాట్లాడరని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. కాళేశ్వరం రూ. 20 వేల కోట్లతో పూర్తయ్యేదని నడ్డా పచ్చి అబద్ధం మాట్లాడారు. ప్రపంచంలో ఎత్తయిన ఎత్తిపోతల పథకం రూ. 20 వేల కోట్లతో పూర్తవుతుందా? అసలు నడ్డాకు కనీస జ్ఞానం ఉందా? అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రభుత్వానికి వస్తున్న ప్రశంసలు నడ్డాకు కనిపించడం లేదా? పది మంది దాకా కేంద్రమంత్రులు వచ్చి తెలంగాణ పథకాలను పొగిడిన విషయం నడ్డా మరిచిపోయారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

బీజేపీ దేశం పాలిట ఏటీఎం అయిందని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఏటీఎం అంటే అమ్మేయడం, తాకట్టు పెట్టడం, మోదెయ్యడం.. ఏటీఎం అంటే అవినీతి తాత మోదీ, ఏటీఎం అంటే ఆదానీ తొత్తు మోదీ అని విమర్శించారు. కాళేశ్వరం టీఆర్ఎస్‌కు ఏటీఎం అయితే.. దేశంలోని ప్రాజెక్టులన్నీ బీజేపీకి ఏటీఎంలా అని ప్రశ్నించారు.

## 25,000 సైనికులు, 1100కు పైగా ట్యాంకులు- రష్యా నష్ట పోయిందన్న ఉక్రెయిన్

కీవ్, మే 6: సుమారు 25,000 సైనికులు, 1100కుపైగా యుద్ధ ట్యాంకులను రష్యా నష్ట పోయిందని ఉక్రెయిన్ తెలిపింది. ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం శుక్రవారం నాటికి 72వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో రష్యాకు జరిగిన నష్టం వివరాలను ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. రష్యా ఇప్పటి వరకు 24,900 సైనికులు, 1,110 ట్యాంకులు, 199 యుద్ధ విమానాలను కోల్పోయిందని తెలిపారు. అలాగే 155 హెలికాప్టర్లు, 2,686 సైనిక వాహనాలు, 502 ఆర్టిలరీ వ్యవస్థలు, 1,900 ఇతర వాహనాలు, ఇంధన ట్యాంకులను రష్యా నష్టపోయిందని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ట్వీట్ చేశారు.

మరోవైపు ఉక్రెయిన్‌పై దాడిని రష్యా కొనసాగిస్తున్నది. మరియుపోల్‌లోని అజోవ్‌స్టల్ స్టీల్ ప్లాంట్ వద్ద రెండో రోజు కూడా భీకర పోరాటం జరిగిందని బ్రిటన్ మిలిటరీ నిఘా సంస్థ పేర్కొన్నట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. కాగా, తూర్పు ఉక్రెయిన్ నగరం క్రమాటోర్స్క్‌లో పెద్ద మందుగుండు సామగ్రి డిపోను తమ క్షిపణులు ధ్వంసం చేశాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే తూర్పు లుహాన్స్క్ ప్రాంతంలో రెండు ఉక్రేనియన్ యుద్ధ విమానాలు, ఒక ఎస్‌యు–25, మిగ్ –29లను తమ వైమానిక దళం కూల్చివేసినట్లు పేర్కొంది.

కాగా, పోలాండ్ కూడా తమకు ముప్పుగా మారుతున్నదని రష్యా ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ శుక్రవారం ఆరోపించారు. ఆ దేశం వ్యాఖ్యలు శృతి మించుతున్నాయని విమర్శించారు. రష్యాపై ఆంక్షలను మరింత కఠినం చేయాలని పోలాండ్ పిలుపునిచ్చింది. అలాగే ఉక్రెయిన్‌కు ఆయుధాలు అందించాలని నాటోను ఆ దేశం కోరడం రష్యాకు ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నది.

## వరంగల్ డిక్లరేషన్ మాత్రమే కాదు.. రైతులకు గ్యారెంటీ: రాహుల్ గాంధీ



హైదరాబాద్, మే 6:రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు కనీస మద్దతు ధర 15వేల రూపాయలు నేరుగా వారి ఖాతాలోకి చేరేలా ఇప్పుడే డిక్లేర్ చేశాం. పార్టీ లీడర్ రేవంత్‌రెడ్డి ఇప్పుడే వివరించారు. ఇది కేవలం డిక్లరేషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ తరపున రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని తెలియజేస్తున్నా. రాష్ట్రంలోని ప్రతి రైతు చదవాలే, ఇది కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అని తెలియజేస్తున్నా. ఈ రో?జు మేము చెప్పదలచుకున్నదొక్కటే.. ఈ రోజు రైతులు బలహీన పడ్డారు. వారికి పునాధిగా వ్యవసాయ పరంగా వారికి సపోర్టుగా ఉండేలా ఈ డిక్లరేషన్ ఉంటుంది.

మిమ్ములను ఇంతకుముందు ఒక ప్రశ్న అడిగాను. ఎవరు ఈ రాష్ట్రానికి సంబంధించిన మోసం చేశారని, తెలంగాణ ప్రజల కలను ఎవరు మోసం చేశారని, వేల కోట్ల అవినీతి ఎవరు చేశారు, దీనికి కారకులెవరు, నష్టం చేసిందెవరు అని మిమ్మల్ని అడుగుతున్నా. దీనికి గట్టిగా మీరే చెప్పాలి. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆలోచన చేయాలే. తెలంగాణ ప్రజలను మోసం చేసిన వారిని, ప్రజల కలలను మోసం చేసిన వారితో మనకు ఎలాంటి సంబంధం ఉండబోదని పార్టీ తరపున తెలియజేస్తున్నా.కాగా, రాహుల్ గాంధీ హిందీ ప్రసంగానికి పార్టీ లీడర్? దుద్దిళ్ల శ్రీధర్?బాబు తెలుగులో అనువాదం చేశారు.

### ఉంటే ఉండండి పోతే పోండి.. కాంగ్రెస్ పార్టీ నేతలకు సీరియస్ వార్నింగ్!

టీఆర్ ఎస్‌తో కానీ, బీజేపీతో కానీ ములాఖత్ అయిన లీడర్లు ఎవరైనా ఉంటే ఆ పార్టీలోకి వెళ్లొచ్చు. కాంగ్రెస్‌లో ఉండాల్సిన అవసరం లేదు. ఎన్నికల సమయంలో వారి పనితీరుతోనే టికెట్లు ఇస్తాం. ప్రజల్లో ఉండి సేవ చేసే వ్యక్తులకు మాత్రమే టికెట్లు ఇస్తాం. అని వరంగల్ డిక్లరేషన్ సభ వేదికగా పార్టీలో అంతర్గత గొడవలు సృష్టించే వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు రాహుల్ గాంధీ.సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు దాని వెనకాల ఒక బలమైన కల ఉండేది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఇస్తే వారు కన్న కల, వారితోపాటు మీరందరు కన్న కల మీతో పాటు నేను కూడా కల.. నెరవేరడానికి, మీతో పాటు ప్రయాణం చేసి ఆ కలను నిజం చేస్తానని ప్రమాణం చేసి చెబుతున్నా అన్నారు రాహుల్ గాంధీ.

### తెలంగాణ కల నెరవేరిందా? ఎవరు లబ్ధిపొందుతున్నారో చెప్పాలే

వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రైతు సంఘర్షణ సభలో పార్టీ అధినేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు. ఆయన మాటల్లోనే.. ప్రసంగం.. "ఈ రోజు రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ. మన రాష్ట్రం కొత్త రాష్ట్రం, నవ రాష్ట్రంగా ఏర్పడ్డది. ఇది చాలామంది యువతులు, అమ్మలు, అక్కలు వారి శ్రమ, రక్తంతో, కన్నీళ్లతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. ఈ తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరి కోసం ఏర్పడలేదు. ఈ రాష్ట్రం రైతు సోదరులకు, కార్మికులకు, యువతీ యువకులకు ఉందని తెలియజేస్తున్నా.. ఈ రోజు ఎనిమిదేండ్లుగా పరిపాలిస్తున్న తెలంగాణ రాష్ట్ర సమితి గురించి కొన్ని ప్రశ్నలు అడగదలుచుకున్నా.. మనం తెలంగాణ వస్తే ఏమవుతుంది అని కలలు కన్నామో ఆ కల ఏమైంది. ఇప్పుడు ఏం జరుగుతోంది. కేవలం ఒక కుటుంబం మాత్రమే లబ్ధి పొందుతోంది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు. రైతు సోదరులు చాలామంది ఆత్మహత్య చేసుకున్నారు. వారి కుటుంబాలకు, వేదిక పై ఉన్న ఈ రైతు కుటుంబాలే కాదు. నెలకు వెయ్యి మంది వరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరి కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారు అని అడుగున్నా.. అని రాహుల్ గాంధీ ప్రశ్నల మీద ప్రశలు సందించారు."

# శరీరాకృతి పట్ల వికార వ్యాఖ్యలు ప్రాణాంతకం

ఒక వ్యక్తి శారీరక ఆకృతి లేదా లక్షణాలను బట్టి అమానవీయ, అవమానకర, అసహ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని 'బాడీ షేమింగ్' అంటాం. ఇటీవలే భార్య అందంగా లేదని ఓ భర్త పెట్టిన వేధింపులతో అమాయక అబల ఆత్మహత్య చేసుకుంది. తన భార్య బాగా అందంగా ఉందని, వివాహేతర సంబంధం కలిగి ఉండవచ్చనే అనుమానంతో భార్యనే హత్య చేశాడో అనాగరిక మానవ మృగం. బాడీ షేమింగ్ దురాచారం పురుషులకు తక్కువగా, మహిళలకు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకరి శారీరక అవలక్షణం మరొకరి సంతోషానికి కారణం కారాదు. ఇలాంటి శారీరక వికారం కలిగిన వారిని జోకర్లుగా చూపించడం నేటి సినిమాలు/ టివీ షోల్లో సాధారణం కావడం విచారకరం.

**వికార వ్యాఖ్యలు:**

లావుగా ఉన్నోడిని 'బండోడని / దున్నపోతని/ పందిలా ఉన్నావని', సన్నగా ఉన్నోడిని 'బక్కోడని/పుల్లారావ్' అని, కంటి రంగును బట్టి 'పిల్లి కండ్లోడ'ని, దేహకండరాల్ని బట్టి 'లావు తోడలు/ బర్రె పిర్రలోడని' నేటి అసభ్య సమాజం తరుచుగా ఎగతాళి మాటల తూటాలు విసురుతూనే ఉంటున్నది. అమ్మాయి స్లిమ్‌గా ఉంటే 'కత్తి'లా ఉందని, చర్మం నలుపుగా ఉంటే 'కర్రోడ'ని, తెల్లగా ఉంటే 'ఎర్రోడని', దంత అమరికలో 'ఎత్తు పళ్లోడని', కురుచగా ఉన్నోళ్లను 'పొట్టోడని', ఆరడుగులా ఉన్నోళ్లని 'పొడుగోడని' అనేక అవమానకర దుర్భాషలను విసిరే ప్రభుద్ధులు మన మధ్యనే ఉన్నారు. ఆకారంపై వికార వ్యాఖ్యలు చేయడం అన్యాయం, అమానవీయం అని సమాజం గుర్తించాలి. సెలబ్రిటీల శరీర ఆకృతులపై అసహ్యకర కామెంట్స్ చేసే వ్యక్తుల మానసిక స్థితి కూడా సరిగ్గా ఉండక పోవచ్చని తెలుస్తున్నది. లావెక్కడం, నల్లగా ఉండడం, బట్టతల ఉండడం, పొట్టరావడం, శరీరాకృతి సరిగ్గా లేకపోవడం, స్టైల్‌గా కనిపించడం, హేయిర్ స్టైల్, పొడుగ్గా ఉండడం, పొట్టిగా ఉండడం లాంటివి సహజంగా వచ్చిన శారీరక మార్పులు మాత్రమే. ప్రత్యేక వస్త్రధారణ, మేకప్ అతిగా/తక్కువగా ఉండడం లాంటి సందర్భాలను ఆసరాగా చేసుకొని పోకిరి సమాజం మాటల ముళ్లతో గుండెల్లో గునపాలుదించుతానే ఉంటుంది. శరీర ఆకారాన్ని బట్టి కూడా పుట్టుకతోనే నలుపు చర్మం రావడం, పొట్టిగా ఉండడం, అంగవైకల్యం, బట్టతల లాంటివి ఎవరు కోరుకునే అంశాలు కావని మనందరికి తెలుసు.

**ట్రోలింగ్:**

మనుషుల శారీరక ఆకృతి పట్ల అసహ్యకరంగా 'ట్రోలింగ్' చేయడం అనే దురాచారం నేటి ఆధునిక సామాజిక మాధ్యమాల్లో సర్వ సాధారణమైంది. ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు సదరు వ్యక్తుల మానసిక స్థితిపై దుష్ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. నేడు జబర్ధస్తుగా అంద వికారమే ఆధారంగా నవ్వుల షోల ఎపిసోడ్లు మనకు తాత్కాలిక ఆనందాన్ని కలిగించి ఉండవచ్చు. బూతుకు, కామెడీకి వ్యత్యాసం చెరిగి పోవచ్చు. మన సమాజం సన్నగా, తెల్లగా, అందంగా ఉన్న వారినే ఆరాదిస్తున్నది. ఇలాంటి వారినే సమాజంలో ప్రముఖులుగా, సినిమాల్లో హీరోలు/ హీరోయిన్లుగా పూజించబడి అసంఖ్యాక అభిమానులను కలిగి ఉంటున్నారు. శారీరక కొలతలను సిక్స్ ప్యాక్, జీరో సైజ్‌లంటూ సమాజం ప్రమాణీకరించింది కూడా. శారీరక ఆకృతిలో తేడాలున్న వారిని 'అంద వికారులంటూ' ముద్ర వేస్తూ, నేటి సమాజంలో అమానవీయ, ఆక్షేపణీయ మాటల తూటాలు విసిరే దురాచారం వేగంగా విస్తరిస్తున్నట్లు కనబడుతున్నది.

**బాడీ షేమింగ్ దుష్ప్రభావాలు:**

బాడీ షేమింగ్ అనాచారానికి గురైన ఆయా వ్యక్తులు మానసికంగా గాయపడడం, కుంగి పోవడం,ఏకాగ్రత కోల్పోవడం, ఆందోళన చెందడం, నిరాశకు గురి కావడం, ఇబ్బంది పడటం, ఆత్మవిశ్వాసం కోల్పోవడం, తన మీద తనకు కోపం రావడం, పది మందిలో నిలువక ఒంటరిగా ఉండి పోవడం, బెదిరింపులను లోను కావడం, ఆవేశంగా ప్రవర్తించడం, ఈటింగ్ డిసార్డర్స్, సెల్ఫ్- ఇంజురీకి పాల్పడడం, వ్యక్తిత్వం తిరోగమన దిశలో మారడం, నిరుత్సాహపడడం, మానసిక రుగ్మతలకు లోను కావడం, సమాజంలోకి/కాలేజీకి వెళ్లడానికి భయపడడం, భావోద్వేగ ఒత్తిడికి లోను కావడం జరుగుతుంది. బాడీ షేమింగ్ వ్యాఖ్యలు చేసేవారిలో బజారు రౌడీలు, శత్రువులు, పోకిరీలతో పాటు తల్లితండ్రులు, సోదర సోదరీమనులు, స్నేహితులు, క్లాస్‌మేట్స్, బంధువులు కూడా ఉండడం చూస్తున్నాం. నాగరికంగా కనిపించే మేక వన్నె గుంట నక్కలు కూడా నోరు జారడం కనిపిస్తున్నది. శరీర ఆకృతితో పాటు ధరించే దుస్తువులను బట్టి కూడా నెగెటివ్ కామెంట్స్ వింటుంటాం. బాడీ షేమింగ్‌లో వ్యక్తిలోని శరీర అమరికను ఇతరులతో పోల్చి హేళన చేయడం, వ్యక్తి ముందే నెగెటివ్ కామెంట్స్ చేయడం, వ్యక్తి లేనపుడు అసహ్యకర వ్యాఖ్యలు చేయడం జరుగుతుంది. శారీరక ఆకారం సరిగా లేని యువతులు, వాటిని వదలుకోవడానికి పలు ఖరీదైన ప్రమాదకర కాస్మటిక్స్, బ్యూటీ పార్లర్లు, సర్జరీలు, చికిత్సలు చేయించుకోవడానికి కూడా వెనుకబడడం లేదు. అధిక బరువుతో లావుగా ఉన్న వారిలో బాడీ షేమింగ్‌కు భయపడి 65 శాతం మంది బరువు తగ్గించుకోవడానికి అతిగా ఖర్చులు చేస్తున్నారు. బాలికల్లో 33 శాతం, బాలల్లో 25 శాతం మంది బరువు-ఆధార అవహేళనాలకు గురి అవుతున్నారు. లావుగా ఉన్న వారిని 84 శాతం మంది సహవిద్యార్థులు హేళన చేయడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 30 మిలియన్ల ప్రజలు బాడీ షేమింగ్ ఫలితంగా ఈటింగ్ డిసార్డర్ వలలో చిక్కుతున్నారు. బాడీ షేమింగ్‌కు గురైన వారిలో ఈటింగ్, స్లీపింగ్ డిజార్డర్స్ తరుచుగా కనిపిస్తాయని తెలుసు. కర్రకు పట్టిన చెదలుగా బాడీ షేమింగ్ అసహ్యకర వ్యాఖ్యలు వ్యక్తి మనసును చిద్రం చేస్తాయి.

**శరీర ఆకృతి దైవప్రసాదం:**

శారీరక ఆకృతి మన చేతిలో లేదు. ఇది పుట్టుకతోనే దేవుడు ప్రసాదించినదని నమ్ముతాం. చర్మ రంగు, ఎత్తు, జట్టు, కళ్లు, లావు లాంటివి జన్మతహ సంక్రమించవచ్చు. సాధారణ జీవనశైలి కలిగిన వారు కూడా సహజంగా లావుగా కనిపిస్తారు. ఇలాంటి వ్యక్తులు బాడీ షేమింగ్‌ను తీవ్రంగా తీసుకోకుండా మానసికంగా ధృఢంగా ఉండే ప్రయత్నం చేయాలి. మనం పట్టించుకొని భయపడినంత కాలం పోకిరీలు హేళన చేస్తూనే ఉంటారు. మనం ప్రతిస్పందించని వేళ, ఎదురు తిరిగి చెప్పు చేత పట్టిన వేళ, అల్లరి మూకలు తోక ముడిచే అవకాశం ఉంటుంది. మానసిక సౌందర్యంతోనే శారీరక వికారాన్ని జయించాలి. నల్లగా, లావుగా, పొట్టిగా ఉన్న వారెందరో ప్రపంచ ఖ్యాతిని పొందడం మనం చూశాం. మన శరీరాన్ని మనమే ప్రేమించుకోవడం ప్రారంభించాలి. బాడీ షేమింగ్‌ను పట్టించుకోకుండా తమ తమ వృత్తుల పట్ల దృష్టి కేంద్రీకృకరించాలి. మన మనసును మన నియంత్రణలో ఉంచుకుంటూ, ఆశావహ జీవనశైలిని అలవర్చుకుంటూ, ఆనందంగా ఉండేందుకు కృషి చేయాలి.

**బాడీ షేమింగ్ ప్రాణాంతకం:**

బాడీ షేమింగ్‌ను బహు తేలికగా తీసుకుంటూ, అమానవీయ అశ్లీల క్రీడలో నిండు మనసులు మానసికంగా కృంగి పోయి ఆత్మహత్యల వరకు దారితీయడం అత్యంత దారుణం. బాడీ షేమింగ్ అశ్లీల, అమానవీయ, అభ్యంతరకర దురాచారానికి దూరంగా సమాజం వికసించాలి. మనిషిని మనిషిగా చూడగలగాలి. శరీర ఆకృతిని బట్టి ఎగతాళి చేయడం, అసహ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని నేరంగా భావించాలి. స్పష్టమైన శిక్షలు ఉండేలా చట్టంలో మార్పులు తేవాలి. మనిషిలో మానవత్వపు పరిమళాలు గుబాళించాలి. ఇకనైన అభ్యంతరకర వ్యాఖ్యలకు తిలోదకాలిచ్చి, మానవీతను ప్రదర్శిద్దాం. మనుషులంతా ఒక్కటే అని నినదిద్దాం. బాహ్య సౌందర్యానికి బదులు అంతర్ సౌందర్యానికి పట్టం కడదాం.



- డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# భారీగా రేషన్ బియ్యం స్వాధీనం



అమరావతి, మే 6:గుంటూరు జిల్లా అమృతలూరు మండల పరిధిలో రేషన్ మాఫియా పేట్రేగిపోతోంది. పోలీసుల మెతక వైఖరి, అవినీతే ఇందుకు కారణమని తెలుస్తోంది. శుక్రవారం తెల్లవారుజామున అమృతలూరు మండల పరిధిలోని తురుమెళ్ల గ్రామంలో జడ్పీ హైస్కూల్ సమీపంలో భారీ ఎత్తున రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పట్టుకున్నారు. లారీని సీజ్ చేసి అమృతలూరు పోలీస్ స్టేషన్కు తరలించారు. కాగా, గత కొద్దికాలంగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రేషన్ బియ్యం, బియ్యం తరలిస్తున్న సంబంధిత వాహనాలను అమృతలూరు పోలీసులకు అప్పగించడం గమనార్హం. నెలవారి మామూళ్లకు అలవాటు పడిన పోలీసులు రేషన్ మాఫియాని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు.

# సైన్స్ అబద్ధం చెప్పదు.. కానీ మోదీ చెబుతారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మే 6: కోవిడ్ మరణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నివేదికపై రాహుల్ గాంధీ స్పందించారు. ఇండియాలో కోవిడ్ వల్ల 47 లక్షల మంది మరణించినట్లు డబ్ల్యూహెచ్‌వో చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ రిపోర్ట్‌ను ప్రభుత్వ వర్గాలు ఖండిస్తున్నాయి. దీనిపై ఇవాళ రాహుల్ తన ట్విట్టర్‌లో రియాక్ట్ అయ్యారు. ప్రభుత్వం పేర్కొన్నట్లు 4.8 లక్షల మంది కాదు అని, కోవిడ్ వల్ల ఇండియాలో 47 లక్షల మంది చనిపోయినట్లు రాహుల్ తెలిపారు. ఈ అంశంలో సైన్స్ అబద్ధం చెప్పదని, కానీ మోదీ సర్కార్ అవాస్తవాలు చెబుతున్నట్లు ఆయన ఆరోపించారు. కుటుంబసభ్యుల్ని కోల్పోయిన వారిని గౌరవించాలని, ఆ ఫ్యామిలీలకు నష్టపరిహారం కింద 4 లక్షలు ఇవ్వాలని తన ట్విట్టర్ రాహుల్ కోరారు.

# దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మే 24 నుంచి ఆరు రైళ్లు రద్దు..

హైదరాబాద్, మే 6:ఎటుమానూరు- కొట్టాయం- చింగవనం స్టేషన్ల మధ్య డబుల్ రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నందున సికింద్రాబాద్-తిరువనంతపురం మధ్య రెండు రైళ్లను మే 24 నుంచి 28 వరకు పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు గురువారం దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 6 నుంచి 17 వరకు మరో ఆరు రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు ప్రకటించారు. నెల్లూరు-సూళ్లూరుపేట్, హెచ్ఎస్ నాందేడ్-సత్రగచీ స్టేషన్ల మధ్య నాలుగు రైళ్లను రద్దు చేశారు. దోన్ గుంటూరు స్టేషన్ల మధ్య రెండు రైళ్ల సమయాలను రీషెడ్యూల్ చేసినట్లు పేర్కొన్నారు.

## ఆర్ఆర్‌బీ ఎన్‌టీపీసీ పరీక్షల నేపథ్యంలో.. నాలుగు ప్రత్యేక రైళ్లు

ఆర్ఆర్‌బీ ఎన్‌టీపీసీ పరీక్షల నేపథ్యంలో ఈ నెల 8 నుంచి 10 వరకు శాలీమార్-చీరాల, హతియా-చీరాల మధ్య నాలుగు ప్రత్యేక రైళ్లు, జబల్‌పూర్, నాందేడ్ స్టేషన్ల మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు గురువారం రైల్వే అధికారులు తెలిపారు.

**హైదరాబాద్-జైపూర్ మధ్య 16 సమ్మర్ స్పెషల్ రైళ్లు**

హైదరాబాద్-జైపూర్ స్టేషన్ల మధ్య 16 సమ్మర్ వీక్లి ప్రత్యేక రైళ్లను ఈ నెల 6 నుంచి జూన్ 26వ తేదీ వరకు నడుపనున్నట్లు రైల్వే జోన్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు.

# వేడి గాలుల నిర్వహణకు మరియు వర్షాకాల సన్నద్ధతకు సంబంధించిన స్థితి నిసమీక్షించడానికి ఏర్పాటైన ఒక ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, మే 6:వేడిగాలు ల నిర్వహణ మరియు వర్షకాలం లో తీసుకోవలసినటువంటి చర్యల కు సంబంధించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ఒక సమీక్ష ను నిర్వహించారు.

దేశవ్యాప్తం గా ఈ సంవత్సరం మార్చి -మే మధ్య కాలం లో అధిక ఉష్ణోగ్రత లు నమోదు అవుతున్న సంగతి ని గురించిన వివరాల ను భారత వాతారణ అధ్యయన విభాగం (ఐఎమ్ డి) మరియు నేశనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ ఆథారిటి (ఎన్ డిఎమ్ఎ) ఈ సమావేశం లో తెలియజేశాయి. రాష్ట్రాల స్థాయి లో, జిల్లాల స్థాయి లో మరియు నగరాల స్థాయి లో ఒక ప్రమాణీకృత ప్రతిస్పందన కోసం హీట్ యాక్శన్ ప్లాన్స్ ను రూపొందించవలసింది గా రాష్ట్రాల కు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల కు సలహా ను ఇవ్వడం జరిగింది. నైరుతి రుతుపవనాల తాలూకు సన్నాహక చర్యల కు సంబంధించినంత వరకు వరదల కాలం లో తగిన సన్నద్ధత ప్రణాళికల ను సిద్ధం చేయడం తో పాటుగా తత్సంబంధి చర్యల ను చేపట్టాలని అన్ని రాష్ట్రాల కు సూచన చేయడమైంది. వరదల బారిన పడగల రాష్ట్రాల లో బలగాల మోహరింపు విషయం లో ప్రణాళిక ను రూపొందించాలని నేశనల్ డిజాస్టర్ రిస్పాన్స్ ఫోర్స్ (ఎన్ డిఆర్ఎఫ్) కు సలహా ఇవ్వడం జరిగింది. ప్రజల ను చైతన్యవంతం చేసేందుకు గాను సామాజిక మాధ్యమాల ను చురుకు గా ఉపయోగించుకోవాలి అని సమావేశం లో పేర్కొనడమైంది.

వడగాడ్పులు లేదా అగ్ని ప్రమాదాల వల్ల సంభవించగల మరణాల ను నివారించడం కోసం అన్ని చర్యల ను మనం తీసుకోవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఆ తరహా సంఘటనలు ఏవైనా తలెత్తినప్పుడు మన ప్రతిస్పందన కాలం అనేది కనీస స్థాయి లో ఉండాలి అని కూడా ఆయన చెప్పారు.

వాతావరణం లో వేడిమి అంతకంతకు పెరుగుతూ ఉన్నందువల్ల ఆసుపత్రుల లో మంటల సంబంధి భద్రతపరమైన ఆడిట్ లను క్రమం తప్పక నిర్వహిస్తుండాలి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. దేశం లో వేరు వేరు ప్రాంతాల లో గల వనాల లో మంటలు చెలరేగే ప్రమాదాల ను గణనీయం గా తగ్గించే దిశ లో కృషి చేయవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఒక వేళ మంటలు గనుక చెలరేగితే అటువంటి ప్రమాదాల ను సకాలం లో గుర్తించడం, మరి అలాగే మంటల ను ఆర్పడం కోసం మరియు మంటలు రేగిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తల ను వేగవంతం గా అమలు చేయడం కోసం అటవీ సిబ్బంది కి, సంబంధిత సంస్థల కు ఉన్న సామర్థ్యాల ను వృద్ధి చేయాలని ఆయన చెప్పారు.

ప్లాటు లు చేయవలసిన అవసరం ఉందని ప్రధాన మంత్రి ఆదేశించారు. ఆ ఏర్పాటులను చేయడం ద్వారా జలం కలుషితం కాకుండా చూడవచ్చు, అలాగే నీటి వల్ల జనించే వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజల ను కాపాడవచ్చు అని ఆయన అన్నారు.

వడగాడ్పుల ను మరియు రాబోయే వర్ష కాలాన్ని దృష్టి లో పెట్టుకొని ఎటువంటి సంఘటన తలెత్తినా ఎదుర్కోవడాని కి అన్ని వ్యవస్థలు తయారు గా ఉండేటట్లు చూడడం కోసం కేంద్రీయ సంస్థ లు మరియు రాష్ట్ర వారీ సంస్థ లు చక్కటి సమన్వయం తో పని చేయవలసిన అవసరం గురించి సమావేశం లో చర్చించడం జరిగింది.

ఈ సమావేశం లో ప్రధాన మంత్రి కి ప్రిన్సిపల్ సెక్రట్రి, ప్రధాన మంత్రి కి సలహాదారులు, కేబినెట్ సెక్రట్రి, హోం శాఖ, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, జల శక్తి శాఖ ల కార్యదర్శులు, ఎన్ డిఎమ్ఎ సభ్యులు, ఎన్ డిఎమ్ఎ మరియు ఐఎమ్ డి డిజి లతో పాటు ఎన్ డిఆర్ఎఫ్ డిజి కూడా పాలుపంచుకొన్నారు.

# గోధుమల సరఫరా, నిలవలు మరియు ఎగుమతుల స్థితిపై సమీక్ష కోసం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 6:గోధుమల సరఫరా, నిలవ మరియు ఎగుమతుల కు సంబంధించిన వివిధ అంశాల ను సమీక్షించడం కోసం ఏర్పాటైన ఒక సమావేశాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు.ఆయా అంశాల పై ఒక సమగ్రమైన నివేదిక ను ప్రధాన మంత్రి కి వివరించడం జరిగింది. పంట ల ఉత్పత్తి పై 2022వ సంవత్సరం మార్చి-ఏప్రిల్ నెలల్లో ఉండే అధిక ఉష్ణోగ్రత ల ప్రభావాన్ని గురించి ఆయన కు తెలియజేయడమైంది. గోధుమ సేకరణ మరియు ఎగుమతి ల స్థితి ని ఈ సమావేశం లో సమీక్షించారు.భారతదేశం లో వ్యావసాయిక ఉత్పత్తుల కు డిమాండు అధికం అవుతున్న నేపథ్యం లో, నాణ్యత పరమైన నియమాల ను మరియు ప్రమాణాల ను పాటించేందుకు అన్ని చర్యల ను తీసుకోవాలని ప్రధాన మంత్రి ఆదేశించారు. అలా అన్ని చర్యల ను తీసుకొంటే ఆహార ధాన్యాల కు మరియు ఇతర వ్యావసాయిక ఉత్పత్తుల కు భరోసా తో కూడినటువంటి ఒక మూలం గా భారతదేశం రూపొందగలుగుతుందని ఆయన అన్నారు. రైతుల కు వీలైనంత అధికం గా సాయం అందేటట్లు చూడవలసిందని కూడా అధికారుల కు ఆయన సూచించారు. బజారు లో ప్రస్తుతం ధరలు రైతుల కు ప్రయోజనకరం గా ఉన్నాయన్న విషయాన్ని సైతం ప్రధాన మంత్రి దృష్టి కి తీసుకు రావడమైంది.ప్రధాన మంత్రి కి ప్రిన్సిపల్ సెక్రట్రి, సలహాదారులు, కేబినెట్ సెక్రట్రి, ఆహారం మరియు సార్వజనిక వితరణ వ్యవస్థ (పిడిఎస్) విభాగం, ఇంకా వ్యవసాయ విభాగం ల కార్యదర్శులు ఈ సమావేశాని కి హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే ఆలయాల అభివృద్ధి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, మే 6: తెలంగాణ రాష్ట్రంలోనే ఆలయాలకు మహర్దశ వచ్చిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతపేట గ్రామంలో రూ.38 లక్షల దేవాదాయ శాఖ నిధులతో నిర్మించిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రికి అర్చకులు, మహిళలు పూర్ణ కుంభం, మంగళ హారతులతో స్వాగతం పలికారు.

అనంతరం నూతన ఆలయంలో నిర్వహించిన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో



ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని పేర్కొన్నారు.

అనంతపేట గ్రామంలో రూ. 38 లక్షలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మించామని అన్నారు.

పక్కనే బంగల్ పేట మహాలక్ష్మి ఆలయాన్ని రూ.5 కోట్లతో నిర్మిస్తున్నామని, 70 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం పక్కనే రూ. నాలుగు కోట్లతో కేజీబీవీ విద్యాలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. అలాగే గ్రామంలోని భీమన్న ఆలయం, శివాలయానికి రూ. పది లక్షల చొప్పున కేటాయించామన్నారు.

జంగల్ హనుమాన్ ఆలయానికి రూ.50 లక్షలు, పెద్దమ్మ తల్లి ఆలయానికి 15 లక్షల నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించారు .పనులు త్వరగా పూర్తి చేయాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ విజయ లక్ష్మి, ఎర్రవోతు రాజేందర్, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, ధర్మజి రాజేందర్, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో ఉద్యోగం సాధించాలి

హైదరాబాద్, మే 6: ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలను పొందాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్ దీనబంధు కాలనీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణా తరగతులపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలాది ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, నిరుద్యోగులంతా కష్టపడి చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని కోరారు.

# ముంపు ముప్పు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్, మే 6: ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే కృష్ణారావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీలలో చేపట్టిన తాగునీటి పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ పనులు పూర్తైన రోడ్లను బాగుచేయాలన్నారు. నియోజకవర్గంలో నూతనంగా పార్కులు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈలు సత్యనారాయణ, గోవర్ధన్‌గౌడ్, జలమండలి జీఎం ప్రభాకర్‌రావు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## రూ.2,500 కోట్లిస్తే సీఎం చేస్తామన్నారు- బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

బెంగళూరు,మే 6: కర్ణాటకలోని అధికార బీజేపీకి చెందిన ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కావడానికి రూ.2,500 కోట్లు ఇవ్వాలని తనను అడిగారని బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ యత్నాల్ ఆరోపించారు. కొందరు ఏజెంట్లు ఈ మొత్తం డిమాండ్ చేశారని తెలిపారు. శుక్రవారం జరిగిన పార్టీ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'రాజకీయాల్లో ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. డబ్బులతో పదవుల ఆశ చూపే దొంగలను నమ్మకూడదు. పార్టీ టికెట్ ఇప్పిస్తాం, సోనియా గాంధీ లేదా జేపీ నడ్డాతో సమావేశం ఏర్పాటు చేస్తాం అంటూ కొందరు ఆశ్రయిస్తుంటారు. అలాంటి వారు నా వద్దకు కూడా ఒకసారి వచ్చారు. రూ.2500 కోట్లు ఇస్తే సీఎం చేస్తామన్నారు. రూ.2500 కోట్లు అంటే వారు ఏమని అనుకుంటున్నారని నేను ఆలోచనలో పడ్డాను. అంత డబ్బు ఎక్కడ ఉంచుతారు? అన్నది నాకు అర్థం కాలేదు. అందువల్ల ఇలా టికెట్లు, పదవుల ఆశ చూపే కంపెనీలు పెద్ద స్కామ్' అని అన్నారు.కాగా, బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ యత్నాల్ చేసిన ఈ వ్యాఖ్యలపై కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ స్పందించారు. ఆయన చేసిన ఈ ఆరోపణలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇది జాతీయ అంశమని, తప్పక దర్యాప్తు చేయాల్సిందేనని అన్నారు.

## అమెరికా స్కూల్‌లో కొట్టుకున్న విద్యార్థులు- ఒకరిపై మరొకరు పిడిగుద్దులు

వాషింగ్టన్, మే 6:: అమెరికా స్కూల్‌లో కొందరు విద్యార్థులు కొట్టుకున్నారు. ఒకరిపై మరొకరు పిడిగుద్దులు కురిపించారు. అరిజోనాలోని టక్సన్ హై స్కూల్‌లో ఈ ఘటన జరిగింది. ఇద్దరు విద్యార్థుల తండ్రి మంగళవారం ఆ స్కూల్‌కు వెళ్లాడు. ఒక కుమారుడ్ని విద్యార్థులు వేధించడాన్ని ఆయన నిలదీశారు. దీంతో ఒక గ్రూప్‌లోని కొందరు తండ్రి ఎదుటే ఆ విద్యార్థిపై దాడి చేశారు. ఆ విద్యార్థి సోదరుడు వారిని ఎదుర్కొన్నాడు.

ఇది చూసి తండ్రి కూడా విద్యార్థులతో తలపడ్డాడు. ఈ నేపథ్యంలో ఆ గ్రూప్‌లోని విద్యార్థులు ఆయనను చుట్టుముట్టి పిడిగుద్దులు కురిపించారు. మరో గ్రూప్ విద్యార్థులు జోక్యం చేసుకోవడంతో అక్కడ పెద్ద ఘర్షణ వాతావరణం తలెత్తింది. సుమారు 30 మంది విద్యార్థులు ఒకరిపై మరొకరు పంచులిచ్చుకున్నారు.

కాగా, స్కూల్ యాజమాన్యం వెంటనే స్పందించి పోలీసులను రప్పించింది. అక్కడకు వచ్చిన పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. ఈ ఘర్షణకు సంబంధించి విద్యార్థి తండ్రితోపాటు మరొకరిని అరెస్ట్ చేశారు. అనంతరం వారిని విడుదల చేశారు. అయితే విద్యార్థుల కోట్లాట నేపథ్యంలో ఆ స్కూల్‌లో లాక్‌డౌన్ విధించారు. మరోవైపు ఘర్షణ సమయంలో కొందరు తమ మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# రైతులకు గుడ్ న్యూస్.. మే 16న రైతు భరోసా.. జూన్‌లో పంట బీమా పరిహారం..

అమరావతి, మే 6:మే 16న వైఎస్ఆర్ రైతు భరోసా నిధుల విడుదల చేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. రైతు భరోసా, రైతులకు పంట బీమా చెల్లింపు, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ ఉపకరణాల పంపిణీ, ఖరీఫ్ సన్నద్ధత, కిసాన్ డ్రోన్లు, మిల్లెట్ పాలసీ, పంట మార్పిడి తదితర అంశాలపై సీఎం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సదర్భంగా సీఎం మాట్లాడుతూ జూన్‌లో 3 వేల ట్రాక్టర్లతో సహా 4014 వ్యవసాయ పరికరాలు పంపిణీకి ఆదేశించారు. జూన్ 15లోపు పంట నష్ట పరిహారం పంపిణీ చేస్తామన్నారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఖరీఫ్‌లో విత్తనాలు, ఎరువుల పంపిణీకి, రైతు కోరిన కంపెనీతో డ్రిప్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్రంలో వ్యవసాయ రంగ పరిస్థితులను సీఎం అధికారులు వివరించారు. 2021 ఖరీఫ్‌లో 90.77 లక్షల ఎకరాల్లో పంటలు సాగు జరగగా.. రబీ 2021?22లో 54.54 లక్షల ఎకరాల్లో పంటసాగు అయినట్లు తెలిపారు. 2020?21లో ఆహార ఉత్పత్తులు 165.07 లక్షల మెట్రిక్ టన్నులు, 2021?22లో 171.7 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చినట్లు చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈఏడాది 4శాతం అధికంగా వ్యవసాయ ఉత్పత్తులు జరిగాయన్నారు. 2021 ఖరీఫ్‌లో వరి, మినుములు, పెసలు, పత్తి ఉత్పత్తులు గత ఏడాదితో పోలిస్తే.. పెరిగందన్నారు. రాష్ట్రంలో అనుకూల పరిస్థితులతో వరుసగా మూడో పంటకూ రైతులు సిద్ధమన్నారు. ఇప్పటివరకూ 66,803 హెక్టార్లలో మూడోపంట సాగు రికార్డు సృష్టించింది. ఇది లక్ష హెక్టార్లు దాటే అవకాశాలున్నాయన్న అధికారులు.. గత ఏడాదితో పోలిస్తే 477శాతం మూడో పంట సాగు విస్తీర్ణం పెరిగిన్నట్లు చెప్పారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే రెడ్యానాయక్

వరంగల్, మే 6:రాష్ట్రం పాడి పంటలతో సమృద్ధిగా నిండాలని.. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక సంతులత కలుగుతుందని, ఆలయాలు భావి తరాలకు సంస్కృతి, సంప్రదాయాలకు ఆలవాలంగా నిలుస్తాయన్నారు. అందులో భాగంగానే సీఎం కేసీఆర్ యాదాద్రి ఆలయాన్ని యావత్ ప్రపంచం అబ్బుర పరిచే విధంగా నిర్మించి భావి తరాలకు అందించారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# ముందరితండాలో విద్యుత్ శాఖ అధికారుల నిర్బంధం

మహబూబ్‌నగర్, మే 6 విద్యుత్ బిల్లుల కలెక్షన్లకు వెళ్లిన అధికారులను తండావాసులు నాలుగు గంటల పాటు నిర్బంధించి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసనకు దిగిన ఘటన శుక్రవారం పెద్దమందడి మండలంలోని ముందరి తండాలో చోటు చేసుకుంది. విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని గతేడాది విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేసి 27 మందిపై కేసు నమోదు చేసినట్లు పెద్దమందడి విద్యుత్ శాఖ శ్రీకాంత్ శర్మ తెలిపారు. పెండింగ్ లో ఉన్న విద్యుత్ బకాయిలు వసూలు చేసేందుకు తనతో పాటు నలుగురు లైన్ మెన్ లతో కలిసి తండాకు వెళ్లగా తండావాసులు తమను గ్రామ పంచాయతీ కార్యాలయానికి వస్తే మాట్లాడుకుందామని మర్యాదపూర్వకంగా పిలిచి అనూహ్యంగా రూములో బంధించి నాలుగు గంటల పాటు నిర్బంధించారని ఆయన తెలిపారు. అధికారులను నిర్బంధించిన సమాచారం తెలుసుకున్న పెద్దమందడి పోలీసులు హుటాహుటిన తండాకు చేరుకొని తండా వాసులతో పాటు విద్యుత్ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. ప్రధానంగా 18మంది లబ్ధిదారులు మీటర్లు మంజూరైనప్పటికీ అవి బిగించకుండా మినిమం బిల్లులు చెల్లిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆయన తెలిపారు. విజిలెన్స్ అధికారులు విధించిన పెండింగ్ బిల్లుల వసూలు కోసం తండాకు వెళ్లామని పోలీసుల రాకతో తండావాసులు శాంతించారని ఏఈ శ్రీకాంత్ శర్మ తెలిపారు.

# ఏపీ ఇంటర్ ఎగ్జామ్స్‌లో మరో ఘోరం.. చైతన్య కాలేజీలో సెల్‌ఫోన్‌తో ప్రిన్సిపల్ హల్‌చల్

అమరావతి, మే 6: నెల్లూరు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమ య్యాయి. అయితే తొలిరోజు నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న శ్రీ చైతన్య జూని యర్ కళాశాల (08054) లో పరీక్షల విధులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సురేంద్రబాబు సెల్‌ఫోన్ కలిగి ఉండడాన్ని ఇంటర్ బోర్డు అధికారులు గుర్తించారు. ఆ విషయాన్ని ఆయన ఇంటర్ బోర్డు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అతనిపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు ఆర్ఐవో వరప్రసా ద్‌ను ఆదేశించారు. బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు నెల్లూరు ఆర్ఐవో సురేంద్రబాబుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.


వంశీ పబ్లికేషన్స్

పెద్దింటి అశోక్ కుమార్

కథలు కన్నడంలోకి





విడుదల
తేదీ: 8-5-2022
స్థలం: నయన సభాంగణం కన్నడ భవనం, జె.సి. రోడ్,
బెంగళూరు

అనువాదం: ఎం.జి. శుభమంగళ


# మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ పథకం

## ఒక జిల్లా ఒక ఉత్పత్తి బ్రాండ్‌ల కింద ఐదు ఉత్పత్తులు ప్రారంభం



న్యూఢిల్లీ, మే 6:శ్రీ పశుపతి కుమార్ పరాస్, కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ. ప్రహ్లాద్ సింగ్ పటేల్, ఈఖఏ కార్యదర్శి శ్రీమతి. అనితా ప్రవీణ్, మంత్రిత్వ శాఖ , నుంచి సీనియర్ అధికారుల సమక్షంలో ఈరోజు న్యూఢిల్లీ లో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (ఖఓఈఓఇ) పథకం క్రింద మూడు 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్' బ్రాండ్‌లను ప్రారంభించారు.

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఖఓఈఓఇ పథకం - బ్రాండింగ్ , మార్కెటింగ్ కాంపోనెంట్ కింద ఎంపిక చేసిన 20 ా ఆూఖల - 10 బ్రాండ్‌లను అభివృద్ధి చేయడానికి భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ -ఔంఈఇఆతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది.

వీటిలో, 7 ODOP బ్రాండ్‌లు , 9 ఉత్పత్తులు ఔంఈఇఆ సహకారంతో విజయవంతంగా ప్రారంభించారు, వీటిలో – బ్రాండ్ : కోరి గోల్డ్; జిల్లా/రాష్ట్రం: కోటా, రాజస్థాన్ ఉత్పత్తి: కొత్తిమీర పొడి, బ్రాండ్ – మఖానా కింగ్ ; జిల్లా/రాష్ట్రం: బీహార్‌లోని దర్భంగా , ముజఫర్‌పూర్, ఉత్పత్తి: ప్లెయిన్ , చత్పత మఖానా), బ్రాండ్ – ఢిల్లీ బేక్స్ (జిల్లా/రాష్ట్రం: ఢిల్లీ, ఉత్పత్తి: కుకీలు , రస్క్), బ్రాండ్ – అమృత్ ఫాల్ (జిల్లా/రాష్ట్రం: గుర్గావ్, హర్యానా ఉత్పత్తి: ఉసిరి రసం), బ్రాండ్ – మధుమంత్ర (జిల్లా/రాష్ట్రం: సహరన్‌పూర్, ఉత్తరప్రదేశ్, ఉత్పత్తి: మల్టీఫ్లోరా హనీ), బ్రాండ్ – సోమదానా (జిల్లా/రాష్ట్రం: థానే, మహారాష్ట్ర, ఉత్పత్తి: మిల్లెట్ ఫ్లోర్) , బ్రాండ్ – కాశ్మీరీ మంత్రం (జిల్లా/రాష్ట్రం: కుల్గామ్, జమ్మూ , కాశ్మీర్ ఉత్పత్తి: రెడ్ చిల్లీ పౌడర్). 7 ా ఆూఖ బ్రాండ్‌లలో, బ్రాండ్ ఢిల్లీ బేక్స్ అక్టోబర్ 2021లో న్యూఢిల్లీలో ప్రారంభమైంది, ఆ తర్వాత బ్రాండ్ మఖానా కింగ్ జనవరి 2022లో పాట్నాలో, మిగిలిన 5 బ్రాండ్‌లు కూడా జనవరి 2022లో న్యూఢిల్లీలో ప్రారంభించారు.

7 ODOP బ్రాండ్‌లు , 9 ఉత్పత్తులు, 3 ా ఆూఖ బ్రాండ్‌లు , మధుర్మితాలు, అనరస్, పిండ్ సే అనే 5 ఉత్పత్తులు , కొత్తగా అభివృద్ధి చేసిన కాశ్మీరీ మంత్ర , మధుమంత్ర బ్రాండ్‌ల క్రింద వరుసగా రెండు ఉత్పత్తులు మసాలా పేస్ట్ , లెమన్ హనీ విజయవంతంగా ప్రారంభించారు.

బ్రాండ్ మధుర్మితాస్ బెల్లం పొడిని పరిచయం చేసింది , ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా ప్రత్యేకంగా ా ఆూఖ కాన్సెప్ట్ కింద అభివృద్ధి చేశారు. ఉత్పత్తి ఎటువంటి రసాయనాలు లేని స్వీటెనర్ , చక్కెర కంటే ఆరోగ్యకరమైనది , రుచికరమైనది. 500 గ్రా. జిప్ పౌచ్ సౌకర్యవంతంగా, సురక్షితమైన నిల్వను అనుమతించడానికి రీ-సీలబుల్ , ఆకర్షణీయంగా రూ. 80లకు అందుబాటులో ఉంటుంది.

మేఘాలయలోని రి భోయ్ జిల్లా నుంచి ఎండిన మసాలా పైనాపిల్ కోసం బ్రాండ్ 'అనరస్' ా ఆూఖ కాన్సెప్ట్ కింద అభివృద్ధి చేశారు. ఈ ఉత్పత్తి చేతితో ఎంపిక చేసిన పైనాపిల్ నుంచి తయారు చేశారు, సహజంగా ఎండబెట్టి , ఒక రహస్య మసాలా మిశ్రమంతో రుచిగా ఉంటుంది, ఇది తిరుగులేని ప్రత్యేక రుచిని ఇస్తుంది. దాని రుచికరమైన రుచితో పాటు, ఎండిన మసాలా పైనాపిల్ విటమిన్ సి - అద్భుతమైన మూలం. దీని ధర రూ. 55గ్రా ప్యాక్‌కి రు. 110లు.

మామిడి పికిల్ కోసం బ్రాండ్- పిండ్ సే ఘర్ కా బనా ఆమ్ కా ఆచార్ - అసలైన రుచిని అందిస్తుంది. ఈ ఆహ్లాదకరమైన ఊరగాయ ఎంపికైన మామిడి పండ్లు, ప్రీమియం నాణ్యమైన పదార్థాలు , సాంప్రదాయ వంటకం నుంచి తయారు చేశారు. నాణ్యత , స్థిరత్వాన్ని నిర్వహించడానికి ఉత్పత్తి చిన్న బ్యాచ్‌లలో చేతితో తయారు చేశారు. ఈ బ్రాండ్ పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లా నుండి ా ఆూఖ కాన్సెప్ట్‌తో అభివృద్ధి చేశారు , పోటీ ధర 500గ్రా పెట్ జార్ కు రూ. 95.

ఇటీవలే ప్రారంభించిన బ్రాండ్‌ల క్రింద రెండు కొత్త ఉత్పత్తులు కూడా ప్రవేశపెట్టారు, కాశ్మీరీ మంత్ర , మధుమంత్ర ా ఆూఖ ఆలోచన క్రింద వరుసగా కుల్గాం జిల్లా, జమ్మూ , కాశ్మీర్ , ఉత్తరప్రదేశ్‌లోని జిల్లా సహరాన్‌పూర్ నుండి, సాంప్రదాయ మిశ్రమ మసాలా వాడకం కాశ్మీరీ శాఖాహారం , మాంసాహార వంటకాల అంతర్భాగం. స్థానికంగా 'వెర్' అని పిలవబడే, టిక్కీ రూపంలో ఉండే మసాలా పేస్ట్ బ్రాండ్ క్రింద కాశ్మీరీ లాల్ మిర్చ్ తర్వాత ప్రారంభించిన రెండవ ఉత్పత్తి. 200గ్రా పీఈటీ జార్ ధర రూ. 200. దీనికి అదనంగా, సహారాన్‌పూర్ నుండి వచ్చిన లెమన్ హనీ, అధిక-నాణ్యత కలిగిన నిమ్మకాయ సారంగా సాదా పాత తేనెకు ప్రత్యేకతను అందిస్తుంది. మీకు ఇష్టమైన పానీయానికి దీన్ని జోడించడం ద్వారా దాన్ని సరికొత్త రుచికి మార్చవచ్చు. 500 గ్రాముల గాజు సీసా పోటీ ధర రూ. 245.

NAFED ప్రకారం, వినియోగదారుల ప్రయోజనం కోసం, అన్ని ఉత్పత్తులు ప్రత్యేకమైన , ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌లో వస్తాయి, ఇవి తేమ , సూర్యరశ్మిని దూరంగా ఉంచుతాయి, తద్వారా ఉత్పత్తి సుదీర్ఘ కాలం నిర్ధారిస్తుంది , తాజాగా ఉంచుతుంది.

మొత్తంగా 10 ా ఆూఖ బ్రాండ్‌లు , 14 ఉత్పత్తులు ఈ పథకం కింద ఔంఈఇఆ , ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ మధ్య అవగాహన ఒప్పందం కింద ప్రారంభించారు. ప్రతి ఉత్పత్తి ఔంఈఇఆ - మార్కెటింగ్ నైపుణ్యం - విస్తృతమైన జ్ఞానం , వారసత్వంతో పాటు ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, సరఫరా గొలుసు , రవాణాలో అనుభవం ఆధారంగా అభివృద్ధి చేశారు. సంబంధిత మార్కెట్లలో బ్రాండ్ కమ్యూనికేషన్‌లో పెరిగిన పెట్టుబడులు , విలువ గొలుసు అంతటా డిజిటలైజేషన్‌పై బలమైన మద్దతుతో ప్రతి బ్రాండ్‌కు ఆదరణ లభిస్తుంది.

అన్ని ఉత్పత్తులు ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు , భారతదేశంలోని ప్రముఖ రిటైల్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి.

PMFME పథకం కింద ఈ ప్రయత్నం ద్వారా, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (ఓఈఖఇలు)ని అధికారికీకరించడానికి, అప్‌గ్రేడ్ చేయడానికి , బలోపేతం చేయడానికి , వాటిని తీసుకోవడానికి ప్రభుత్వం - దృష్టి, ప్రయత్నాలు , ప్రయత్నాలు ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆత్మనిర్భర్ భారత్‌కు దగ్గరగా అడుగులు వేస్తుంది. ఓఈఖఇలు ముందుకు రావాలని , ఈ ప్రయత్నం కింద బ్రాండింగ్ మద్దతును పొందాలని ప్రోత్సహిస్తున్నారు.

ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద ప్రారంభించిన, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (ఖఓఈఓఇ) - ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ స్కీమ్ అనేది కేంద్ర ప్రాయోజిత పథకం, ఇది ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ లో అసంఘటిత విభాగంలో ఉన్న వ్యక్తిగత సూక్ష్మ సంస్థల పోటీతత్వాన్ని పెంపొందించడం కోసం ఏర్పాటు చేశారు. అధికారికీకరణను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగానికి చెందినది , రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, స్వయం సహాయక బృందాలు , ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు వారి మొత్తం విలువ గొలుసుతో పాటు మద్దతునిస్తుంది. 2020-21 నుండి 2024-25 వరకు ఐదు సంవత్సరాల కాలంలో రూ. 10,000 కోట్ల మూల నిధితో , ప్రస్తుతం ఉన్న మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌ల అప్-గ్రేడేషన్ కోసం ఆర్థిక, సాంకేతిక, వ్యాపార మద్దతును అందించడానికి 2,00,000 మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు నేరుగా సహాయం చేయడం ఈ పథకం ఉద్దేశం .

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్ - ఇంచార్జి డీసీపీ అఖిల్



హైదరాబాద్, మే 6:రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు అంటగడితే విత్తన డీలర్ల, యజమానుల పై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని పోలీస్ మంచిర్యాల ఇంచార్జి డీసీపీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. బెల్లంపల్లి లోని ఫంక్షన్ హాల్ లో బెల్లంపల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన బెల్లంపల్లి రూరల్ బెల్లంపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలాల పరిధిలోని విత్తన వ్యాపారులకు,ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీ వారికి నకిలీ విత్తనాలపై, నిషేధిత గడ్డి మందులపై, అక్రమ రవాణా పైన అవగాహన సదస్సు నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులను ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించదని తెలిపారు. విత్తనాల విక్రయాలపై ప్రత్యేక బృందాలు నిఘా పెట్టాయి అని నకిలీ విత్తనాలు అమ్మిన, నిల్వచేసిన రవాణా చేసిన, నకిలీ దందా చేస్తున్నట్లు తెలిసిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ..కర్ణాటక ..మహారాష్ట్ర నుంచి మంచిర్యాల జిల్లాలో నకిలీ విత్తనాలు అధికంగా వస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు నిషేధిత గడ్డి మందు అధిక ధరకు అమ్మి మోసం చేస్తే చర్యలు తప్పవన్నారు. బిల్లు లేకుండా ఎవరైనా విత్తనాలు అమ్మితే వెంటనే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి ఏడ్ల మహేష్,మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, బెల్లంపల్లి టౌన్ సీఐ రాజు,బెల్లంపల్లి రూరల్ సీఐ బాబు రావు,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీశ్, ఎస్సైలు వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు, ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ వారు

# త్వరలోనే మడిపల్లికి కాళేశ్వరం జలాలు : మంత్రి ఎర్రబెల్లి



మహబూబాబాద్, మే 6:: ఈ ఎండాకాలంలోనే మడిపల్లి గ్రామానికి కాళేశ్వరం జలాలను తీసుకొస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి పోలేపల్లి, మడిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

పోలెపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, రూ. 16 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ. 40లక్షలతో సీసీ రోడ్లు, రూ. 20 లక్షలతో డ్రైనేజీలకు ప్రారంభోత్సవాలు చేశారు.

రూ. 4 కోట్ల 56 లక్షలతో చేపట్టిన పోలేపల్లి నుంచి చంద్రు తండా వరకు బీటీ రోడ్డు, రూ. 60 లక్షలతో తాన్య తండాకు బీటీ రోడ్డు, రూ. 14లక్షల 94 వేలతో మన ఊరు- మన బడి కార్యక్రమాల శంకుస్థాపనలు చేశారు. ఎస్వీకే తండాలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి, రూ. 40 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 30 లక్షలతో మురుగు నీటి కాలువల పనులకు ప్రారంభోత్సవాలు చేశారు.

మడిపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రవేశం, రూ. 80 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 40 లక్షలతో డ్రైనేజీ, రూ. 16 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రారంభోత్సం చేశారు. అలాగే, రూ. 4 కోట్ల 53 లక్షలతో ఖఓఊజ రోడ్డు,రూ. 60లక్షలతో బీటీ రోడ్డు, మడిపల్లిలో రూ. 4 లక్షల 40 వేలతో మన ఊరు, మన బడి అభివృద్ధి పనులు, రూ. 6 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కంటాయపాలెం గ్రామంలో దుర్గమ్మ గుడికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎండా కాలంలోనే మడిపల్లి గ్రామానికి కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తాం. ఇక్కడి చెరువు నింపి, ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం

హైదరాబాద్, మే 6:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు భారత వాతావరణ శాఖ సీరియస్ అలర్ట్‌ని తెలియజేసింది. దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. దీనివల్ల రాగల 24 గంటల్లో వాతావరణంలో తీవ్ర పరిణామాలుంటాయని తెలిపింది. 24 గంటల్లో అల్పపీడనం బలపడి వాయవ్య దిశగా పయనిస్తూ వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కాగా, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని సూచించారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే వెనక్కి తిరిగి రావాలని హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని, ఒంటరి ప్రదేశాల్లో, చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు.

## పిడుగు హెచ్చరిక..

ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట, నందిగామ, పెనుగ్రంచిప్రోలు, వీరుల్లపాడు ప్రాంతాల్లో,

నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లో.. వైఎస్సార్ జిల్లాలోని గోపవరం మండలం, దాని పరిసర ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని హెచ్చరించారు.

# ఏపీలో రోజుకో అత్యాచారం, కౌలు రైతుల ఆత్మహత్యలు.. జగన్ రెడ్డి పాలనకు ఇదే నిదర్శనం: జనసేన




అమరావతి, మే 6: రోజుకో అత్యాచారం.. కౌలు రైతుల ఆత్మహత్యలు.. ఇవీ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర దుస్థితికి నిదర్శనం అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి పరిపాలనా దక్షతతోపాటు పాలన మీద ఆసక్తి , చొరవ కూడా కరువయ్యాయని విమర్శించారు. అందువల్లే రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3వేల మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యకు పాల్పడితే వారిని ఆదుకోలేదని ధ్వజమెత్తారు. కాగా, వారికి భరోసా ఇచ్చేందుకు ముందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన 130 మంది కౌలు రైతుల కుటుంబాలకు భరోసా నింపేందుకు ఈ నెల 8వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్నట్టు తెలిపారు.


ఆహ్వానం

మహిత సాహితీ
శ్రీ త్యాగరాయ గానసభ, హైదరాబాద్
సంయుక్త నిర్వహణలో-

శ్రీ నకరికంటి వేంకటేశ్వరరావు
పుట్టినరోజు సందర్భంగా
'నరికంటి పురస్కారాల ప్రదానోత్సవం-కవిసమ్మేళనం'

7 మే, 2022, శనివారం, సాయంత్రం 6 గంటలకు
కళా లలిత కళావేదిక, శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడ పల్లి, హైదరాబాద్

సభాధ్యక్షులు
డా. వడ్డెపల్లి కృష్ణ
ప్రముఖ కవి, సినీగేయ రచయిత, సినీ దర్శకులు

ముఖ్య అతిథి
శ్రీమతి డా. వై. జయప్రద
హెచ్.ఆర్ డైరక్టర్, అవంతి గ్రూప్ కళాశాలలు

విశిష్ట అతిథి
శ్రీ కళా వి.ఎస్. జనార్దన మూర్తి
అధ్యక్షులు, ప్రపంచ రికార్డుల శ్రీ త్యాగరాయ గానసభ

పురస్కార గ్రహీతలు
శ్రీమతి డా. శారదా పూర్ణ శొంఠి
సంగీత సాహిత్య సమలంకృత
శ్రీ కె.యల్. కామేశ్వర రావు
చమత్కార కవి
శ్రీ బైస దేవదాసు
నేటి నిజం పత్రికా సంపాదకులు

తొలి పలుకులు
శ్రీమతి స్వాతి శ్రీపాద
అధ్యక్షులు, మహిత సాహితీ

ప్రఖ్యాత కవయిత్రుల కవి సమ్మేళన నిర్వహణ
శ్రీమతి తమిరిశ జానకి
గౌరవాధ్యక్షులు, మహిత సాహితీ

వందన సమర్పణ
శ్రీమతి శిష్ట్లా మాధవి
శ్రీ నకరికంటి పురస్కారాల ప్రదాత

శిష్ట్లా మాధవి
కార్యదర్శి, మహిత సాహితీ

కళా శారద దీక్షితులు
కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ

# ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాహుల్ సభకు తరలిన రైతులు, కాంగ్రెస్ శ్రేణులు



రాజన్న సిరిసిల్ల, మే 6:(నేటినిజం ప్రతినిధి): రైతు సంఘర్షణ సభకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు, సానుభూతి పరులు. పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన రైతు సంఘర్షణ సభ కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో జిల్లా నాయకులు ఆది శ్రీనివాస్ బస్సులలో వేలాది మంది సభకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ సభ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో మరింతగా దూకుడు పెంచడం ఖాయమని, రాహుల్ గాంధీ అంటే తెరాస పార్టీ అధిష్టానం , తెలంగాణ ప్రభుత్వం ఎంత భయపడుతుందో నేడు ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు చూస్తే తెలుస్తుందనిఅన్నారు..ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి ,కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్ ,చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కనికరపు రాకేశ్ ,కదిరి రాజ్ కుమార్,పాత సత్య లక్ష్మీ ,నాగుల రాముగౌడ్ నాగుల విష్ణు కాంగ్రెస్ మండల ,గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# లనెక్స్ 2022 ఆర్థిక సంవత్సరానికి బలమైన ప్రారంభాన్ని ఇచ్చింది

హైదరాబాద్, మే 6:సవాళ్ళతో కూడిన వాతావరణంలో, స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లనెక్స్ 2022 సంవత్సరానికి బలమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈరోజు, ఏప్రిల్ 19న విడుదల చేసిన మొదటి త్రైమాసికానికి సంబంధించిన ప్రాథమిక గణాంకాలను ధృవీకరించింది.లనెక్స్ రెండవ త్రైమాసికంపై కూడా నమ్మకంగా ఉంది, దీనిలో 280 మిలియన్ యూరోలు మరియు 350 మిలియన్ యూరోలు మధ్య ఇబిఐటిడిఏ ప్రీ ఎక్సెప్షనల్స్‌ను గ్రూప్ ఆశించింది. అంతకు ముందు సంవత్సరం త్రైమాసికంలో, కంపెనీ 277 మిలియన్ల యూరోలను ఆర్జించింది. పూర్తి సంవత్సరానికి, లనెక్స్ ఇప్పటికీఇబిఐటిడిఏ ప్రీ ఎక్సెప్షనల్స్ మునుపటి సంవత్సరం కంటే గణనీయంగా ఎక్కువగా ఉండాలని ఆశిస్తుంది. ఏదేమైనప్పటికీ, మార్గదర్శకత్వం ఉక్రెయిన్‌లో యుద్ధం యొక్క సంభావ్య తదుపరి ప్రభావాలను ఐఎఫ్ ఎఫ్ యొక్క మైక్రోబియల్ కంట్రోల్ వ్యాపారం యొక్క సముపార్జన యొక్క సహకారాన్ని పరిగణనలోకి తీసుకోదు. మూడవ త్రైమాసికంలో లావాదేవీ ముగుస్తుందని భావిస్తున్నారు."స్పెషాలిటీ కెమికల్స్‌పై మా దృష్టితో, మేము ఇటీవలి సంవత్సరాలలో బలమైన మార్కెట్ స్థానాలను నిర్మించాము, ఇది ప్రస్తుత పరిస్థితిలో ప్రత్యేకంగా చెల్లించబడుతుంది.మేము మా అమ్మకపు ధరల ద్వారా అధిక ముడి పదార్థం మరియు శక్తి ఖర్చులను బదిలీ చేయవచ్చు.అయినప్పటికీ, భవిష్యత్ వ్యాపార పనితీరుపై ఉక్రెయిన్లో యుద్ధం యొక్క ప్రభావాన్ని అంచనా వేయడం అసాధ్యం.కాబట్టి మేము తదుపరి పరిణామాలను చాలా నిశితంగా పరిశీలిస్తున్నాము,"అని లనెక్స్ ఏజి యొక్క బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ చైర్మన్ మథియాస్ జాచెర్ట్ అన్నారు.2022 మొదటి త్రైమాసికంలో,ఇబిఐటిడిఏ ప్రీ ఎక్సెప్షనల్‌లు గణనీయంగా పెరిగాయి మరియు 320 మిలియన్ల యూరోలకు చేరాయి, ఇది మునుపటి సంవత్సరం 242 మిలియన్ల యూరోల కంటే 32.2 శాతం ఎక్కువ. ముఖ్యంగా స్పెషాలిటీ అడిటివ్స్ సెగ్మెంట్ బాగా పని చేయడంతో కంపెనీ యొక్క మిగతా అన్ని విభాగాలు వృద్ధికి దోహదపడ్డాయి. అధిక అమ్మకపు ధరల ద్వారా గణనీయంగా పెరిగిన ముడిసరుకు మరియు శక్తి ఖర్చులను లనెక్స్ ఆమోదించింది. విజయవంతమైన కొనుగోళ్లు, ముఖ్యంగా ఎమరాల్డ్ కలామా కెమికల్, అలాగే సానుకూల ఆదాయ సహకారాన్ని అందించాయి.ఇబిఐటిడిఏ మార్జిన్ ప్రీ ఎక్సెప్షనల్స్ 13.2 శాతానికి చేరుకుంది, ఇది ఏడాది క్రితం 14.3 శాతంగా ఉంది.గ్రూప్ అమ్మకాలు మొదటి త్రైమాసికంలో 2.432 బిలియన్ల యూరోలకు చేరుకున్నాయి, ఇది మునుపటి సంవత్సరం 1.693 బిలియన్ల యూరోలకు కంటే 43.7 శాతం పెరిగింది. మునుపటి సంవత్సరంలో 63 మిలియన్ యూరోల నిరంతర కార్యకలాపాల ద్వారా వచ్చిన నికర ఆదాయం తర్వాత, నికర ఆదాయం 98 మిలియన్ యూరోలకు చేరుకుంది.

# బూస్టర్ డోస్ కేంద్రం ఉచితంగా ఇవ్వాల్సిందే : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మే 6: ఈ దేశ, రాష్ట్ర ప్రజలకు బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాల్సిందేనని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కోఠి మెటర్నిటీ ఆసుపత్రిలో కొత్త బ్లాక్‌ను, ఐసీయూను, లేబర్ రూంను ప్రారంభించిన అనంతరం మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బూస్టర్ డోస్‌ను ఉచితంగా ఇవ్వాలని కేంద్ర మంత్రికి స్వయంగా తానే లేఖ రాశానని హరీశ్‌రావు గుర్తు చేశారు. 18 నుంచి 59 ఏండ్ల వయసు మధ్య వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా బూస్టర్ డోస్ ఇవ్వాలన్నారు. దీనికి అనుమతి ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. కానీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ విషయంలో మరోసారి కేంద్రానికి లేఖ రాసి, సంప్రదింపులు జరుపుతామన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ దేశ, రాష్ట్ర ప్రజలకు ఉచితంగా బూస్టర్ ఇవ్వాలని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా లాయర్ సుభానీ షేక్ ప్రమోషన్.. కొలీజియం ఆమోదం!

అమరావతి, మే 6:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రస్తుత న్యాయవాది మహబూబ్ సుభానీ షేక్‌ను నియమించాలన్న ప్రతిపాదనకు సుప్రీంకోర్టు కొలీజియం ఆమోదం తెలిపింది. ఇంకా ఢిల్లీలో పని చేసున్న ఏడుగురు న్యాయవాదులను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని చేసిన ప్రతిపాదనకు కొలీజియం ఆమోద ముద్ర వేసింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సారధ్యంలో కొలీజియం ఈ నెల నాలుగో తేదీన సమావేశమైంది.

ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదులుగా పని చేస్తున్న వికాస్ మహాజన్, తుషార్‌రావు గెడెల, మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా, సచిన్ దత్తా, అమిత్ మహాజన్, గౌరాంగ్ ఖాంత్, సౌరబ్ బెనర్జీలను న్యాయమూర్తులుగా నియమించాలన్న ప్రతిపాదనను కొలీజియం ఆమోదించింది. ఢిల్లీ హైకోర్టులో పూర్తి న్యాయమూర్తుల సంఖ్య 60 కాగా, 35 మంది మాత్రమే పని చేస్తున్నారు.

పాట్నా హైకోర్టులోనూ ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను న్యాయమూర్తులను నియమించాలని చేసిన ప్రతిపాదనకు సుప్రీంకోర్టు కొలీజియం ఆమోదం తెలిపింది. వారిలో శైలేంద్ర సింగ్, అరుణ్ కుమార్ ఝా, జితేంద్ర కుమార్, అలోక్ కుమార్ పాండే, సునీల్ దత్తా మిశ్రా, చంద్ర ప్రకాశ్ సింగ్, చంద్రశేఖర్ ఝా ఉన్నారు.

# ఐఐటీ మద్రాస్‌లో ఉచితంగా కంప్యూటర్ సైన్స్ కోర్సులు

హైదరాబాద్, మే 6: ఐఐటీలో సీటు రావడం అంటే మామూలు విషయం కాదు !! ఎంతో కష్టపడితే కాని అందులో సీటు రాదు ! కొంతమంది కష్టపడినా నాణ్యమైన విద్య దక్కకపోవడం వల్ల కూడా జేఈఈ వంటి ఎంట్రన్స్ టెస్ట్‌లో సరైన స్కోర్ చేయలేక సీటు పొందలేకపోతుంటారు.

అలాంటి వాళ్లకు ఐఐటీ మద్రాస్ గుడ్ న్యూస్ చెప్పింది. ఐఐటీ క్యాంపస్‌లో చదవాలన్న ఆశ ఉండి సీటు దక్కకపోవడంతో ఏదో ఇన్‌స్టిట్యూట్‌లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం చేస్తోంది ఐఐటీ మద్రాస్. తమ క్యాంపస్‌లోని కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ప్రొఫెసర్లు చెప్పిన క్లాసులు, ఇతర మెటీరియల్‌ను దేశంలోని ఏ మారుమూల ప్రాంతంలో చదువుకునే విద్యార్థి అయినా సరే ఉచితంగా యాక్సెస్ చేసుకునే సదుపాయం కల్పించింది

.ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్, కంప్యూటర్ ఆర్గనైజేషన్, అల్గారిథమ్‌లపై కోర్ కంప్యూటర్ సైన్స్ కోర్సులను ఎవరైనా యాక్సెస్ చేసుకునేందుకు ఐఐటీ మద్రాస్ వీలు కల్పించింది. ఇందుకోసం హ్టిబిజూ://నిబఎ.తితిబిఎ.జీఇ.తిని/ఇబవ/ పోర్టల్‌ను అందుబాటులో ఉంచింది. కరోనా సమయంలో విద్యార్థులకు చెప్పిన లెక్చర్స్‌కు సంబంధించిన యూట్యూబ్ రికార్డింగ్‌లను ఇందులో పొందుపరిచింది. విద్యాసంస్థలు, విద్యార్థులతో పాటు ఆసక్తి ఉన్న ఎవరైనా ఈ కోర్సులను ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపింది.

# థర్మల్ పవర్ ప్లాంట్లలో ఉపయోగించే బొగ్గు దిగుమతి స్థితిపై రాష్ట్రాలతో సమీక్ష

**-బొగ్గు దిగుమతుల కోసం ఆర్డర్లు ఇవ్వమని శ్రీ ఆర్.కె.సింగ్ రాష్ట్రాలకు సూచించారు**
**-బొగ్గు కంపెనీల నుండి ఉత్పత్తైన బొగ్గుకు అనులోమానుపాతంలో అన్ని జెన్‌కోలకు దేశీయ బొగ్గు సరఫరా చేయబడుతుంది**
**-తమిళనాడు మరియు మహారాష్ట్ర బొగ్గు దిగుమతి కోసం ఆర్డర్లు చేశాయి**
**-పంజాబ్ మరియు గుజరాత్ టెండర్లను ఖరారు చేసే దశలో ఉన్నాయి**

న్యూఢిల్లీ, మే 6:కేంద్ర విద్యుత్ మరియు ఎన్ఆర్ఈ మంత్రి శ్రీ. ఆర్.కె. సింగ్ థర్మల్ పవర్ ప్లాంట్లలో ఉపయోగించే బొగ్గు దిగుమతి స్థితిని సమీక్షించారు. నిన్న జరిగిన వర్చువల్‌గా జరిగిన సమావేశంలో సెక్రటరీ (పవర్) శ్రీ అలోక్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు మరియు జెన్‌కోలు పాల్గొన్నారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా దేశీయ బొగ్గు సరఫరాలో ఉన్న పరిమితుల దృష్ట్యా థర్మల్ పవర్ ప్లాంట్‌లలో కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను మంత్రి హైలైట్ చేశారు. 2022 మే నెల నుంచే అదనపు బొగ్గు పవర్ ప్లాంట్‌లకు చేరేలా బ్లెండింగ్ ప్రయోజనం కోసం బొగ్గు దిగుమతికి ఆర్డర్లు ఇవ్వాలని రాష్ట్రాలకు సూచించారు. బొగ్గు కంపెనీల నుంచి వచ్చే బొగ్గుకు అనుగుణంగా అన్ని జెన్‌కోలకు దేశీయ బొగ్గును సరఫరా చేస్తామని గౌరవ మంత్రి తెలిపారు. లింకేజ్ బొగ్గుపై భారాన్ని తగ్గించడంలో సహాయపడే బొగ్గు అవసరాలను తీర్చడానికి క్యాప్టివ్ మైన్స్ నుండి ఉత్పత్తిని పెంచాలని ఆయన రాష్ట్రాలకు సూచించారు. రాష్ట్రాలు తమ పవర్ ప్లాంట్లలో బొగ్గు అవసరాల కొరతను తీర్చడానికి రైల్-కమ్-రోడ్ (ఆర్‌సిఆర్) మోడ్‌లో ఆఫ్-టేక్ చేయడం ద్వారా తమ పవర్ ప్లాంట్‌లకు బొగ్గు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఆర్‌సీఆర్ బొగ్గును ఎత్తివేయని రాష్ట్రాలకు కేటాయింపు రద్దు చేయబడుతుంది మరియు అది ఇతర రాష్ట్రాలకు అందించబడుతుంది . సంబంధిత రాష్ట్రాలు తమ రాష్ట్రాల్లో ఏవైనా కొరత మరియు తత్ఫలితంగా విద్యుత్ కొరతలకు బాధ్యత వహిస్తాయి. సమావేశంలో సీఈఏ సమర్పించిన డేటా ప్రకారం తమిళనాడు మరియు మహారాష్ట్ర రాష్ట్రాలు బొగ్గు దిగుమతికి ఆర్డర్లు ఇచ్చాయని, పంజాబ్ మరియు గుజరాత్ టెండర్లు ఖరారు దశలో ఉన్నాయని గుర్తించబడింది; మరియు ఇతర రాష్ట్రాలు తమ పవర్ ప్లాంట్లలో సకాలంలో కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవడానికి అదనపు ప్రయత్నాలు చేయవలసి ఉంటుంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు టెండర్లు జారీ చేసే ప్రక్రియలో ఉన్నాయి. హర్యానా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా మరియు జార్ఖండ్‌లు బొగ్గు దిగుమతికి సంబంధించి ఇంకా టెండర్లు జారీ చేయలేదు లేదా ఎటువంటి ముఖ్యమైన చర్యలు తీసుకోలేదు మరియు వాటి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు సరఫరాను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో ఆర్‌సీఆర్ స్థితిపై కూడా చర్చించారు మరియు కేటాయించిన బొగ్గును తీసుకోవడంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా మరియు ఉత్తరప్రదేశ్‌ల పురోగతి సంతృప్తికరంగా లేదని గమనించబడింది. ఈ బొగ్గును త్వరగా తీసుకోవాలని ఆ రాష్ట్రాలకు సూచించబడింది. లేని పక్షంలో ఈ ఆర్‌సీఆర్ బొగ్గు అవసరమైన ఇతర జెన్‌కోలకు కేటాయించబడుతుంది.

# 'ఆత్మనిర్భర్ భారత్ అనేది మన బాటే కాక మన సంకల్పం కూడాను

న్యూఢిల్లీ, మే 6:"ఇఎఆర్ టి హెచ్ (అర్థ్) కోసం పని చేద్దాం; ఇక్కడ అర్థ్ అనేది పర్యావరణాని కి, వ్యవసాయాని కి, రీసైక్లింగు కు, సాంకేతిక విజ్ఞానాని కి మరియు ఆరోగ్య సంరక్షణ కు ఒక సంకేతచిహ్నం గా ఉంది"

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న జైన్ ఇంటర్ నేశనల్ ట్రేడ్ ఆర్గనైజేశన్ ఆధ్వర్యం లో 'జీతో కనెక్ట్ 2022' ప్రారంభ సమావేశాన్ని ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రసంగించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు న జరుగుతూ ఉన్న కార్యక్రమం తాలూకు ఇతివృత్తం లో 'సబ్ కా ప్రయాస్' భావన ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశం యొక్క అభివృద్ధి సంకల్పాల ను ప్రపంచం తన లక్ష్యాల సాధన కు ఒక మాధ్యమం గా తలుస్తోంది అని కూడా ఆయన అన్నారు. ప్రపంచ శాంతి కావచ్చు, ప్రపంచ సమృద్ధి కావచ్చు.. ప్రపంచ సవాళ్ళ కు సంబంధించిన పరిష్కారాలు కావచ్చు, లేదా ప్రపంచ సరఫరా వ్యవస్థ ను బలపరచడం కావచ్చు.. భారతదేశాని కేసి ప్రపంచం ఎంతో భరోసా తో చూస్తున్నది అని ఆయన అన్నారు. " 'అమృత కాలాని'కై భారతదేశం తీసుకొన్న సంకల్పాన్ని గురించి నేను అనేక యూరోపియన్ దేశాల కు వెల్లడించి కొద్ది సేపటి క్రితం స్వదేశాని కి తిరిగి వచ్చాను" అని ఆయన అన్నారు.

ప్రావీణ్యం అవసరమైన రంగం, ఆందోళన ను రేకెత్తిస్తున్న రంగం లేదా ప్రజల ఆలోచనల లో ఎంతటి భిన్నత్వం అయినా కావచ్చు, అయితే అవి అన్నీ కూడాను న్యూ ఇండియా యొక్క ఉన్నతి అనే అంశం తో పెనవేసుకొని ఉన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రస్తుతం భారతదేశం ఇది సాధ్యమా?, మరి దీనికి అవసరమైన సత్తా ఉందా? అనేటటువంటి అంశాల కు అతీతం గా పయనిస్తున్నది. ప్రపంచ సంక్షేమం అనే ఒక అతి పెద్ద ప్రయోజనం కోసం కృషి చేస్తున్నది అని ప్రతి ఒక్కరికి అనిపిస్తోంది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. సరి అయినటువంటి ఉద్దేశ్యాలు, స్పష్టమైన అభిమతం మరియు అనుకూలమైనటువంటి విధానాలతో ముడిపడ్డ తన మాటల ను ఆయన పునరుద్ఘాటిస్తూ, ప్రస్తుతం దేశం సాధ్యమైనంత విస్తృత స్థాయి లో ప్రతిభ ను, వ్యాపారాన్ని మరియు సాంకేతిక విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఇప్పుడు దేశం లో ప్రతి రోజు డజన్ ల కొద్దీ స్టార్ట్-అప్స్ నమోదు అవుతున్నాయి. ప్రతి వారం లో ఒక యూనికార్న్ రూపుదాల్చుతోంది అని ఆయన అన్నారు.ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్.. అదే, జిఇఎమ్ పోర్టల్ (ఉవట జూనీతీబిజీశ్రీ) ఆరంభం అయినప్పటి నుంచి కొనుగోళ్ళు అన్నీ కూడాను అందరి సమక్షం లో ఒక ప్లాట్ ఫార్మ్ పైన జరుగుతున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ఇప్పుడు మారుమూల గ్రామాల కు చెందిన వారు, చిన్న దుకాణదారులు, స్వయం సహాయ సమూహాలు వారి వారి ఉత్పత్తుల ను ప్రభుత్వాని కి నేరు గా అమ్మేందుకు అవకాశం ఉంది. మరి ఇవాళ 40 లక్షల మంది కి పైగా అమ్మకందారు సంస్థ లు జిఇఎమ్ పోర్టల్ తో చేతులు కలిపాయి అని ఆయన వివరించారు. పారదర్శకత్వం తో కూడినటువంటి 'ఫేస్ లెస్' (మానవ ప్రమేయాని కి తావు లేనటువంటి) పన్ను నిర్ధారణ, 'ఒక దేశం-ఒక పన్ను', ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహక పథకాల ను గురించి కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు.

భవిష్యత్తు దిశ గా సాగిపోవడానికి మనం అనుసరిస్తున్న మార్గం మరియు గమ్యస్థానం అనేవి స్పష్టం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. "ఆత్మనిర్భర్ భారత్ అనేదే మనం నడచి వెళ్తున్న బాట; అదే మన సంకల్పం కూడాను. గడచిన కొన్ని సంవత్సరాల లో మనం దీని కోసం అవసరమైన వాతావరణాన్ని ఏర్పరచడం లో నిరంతరం పాటుపడుతూ వచ్చాం" అని ఆయన అన్నారు.

ఇఎఆర్ టిహెచ్ (అర్థ్) కోసం కృషి చేయవలసిందంటూ సభికుల కు ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని గురించి ఆయన మరింత విశదీకరిస్తూ, 'ఇఎఆర్ టిహెచ్' అనే పదం లో 'ఇ' అనే అక్షరం పర్యావరణం యొక్క సమృద్ధి ని సూచిస్తుంది అన్నారు. వచ్చే సంవత్సరం లో ఆగస్టు 15వ తేదీ నాటి కల్లా ప్రతి జిల్లా లో కనీసం 75 అమృత్ సరోవరాల ను ఏర్పాటు చేయాలి. మరి ఈ ప్రయత్నాల కు మద్ధతు గా నిలబడడం ఎలా అనేది చర్చించుకోండి అని సభికుల కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక 'ఇఎఆర్ టిహెచ్' లో 'ఎ' అంటే వ్యవసాయాన్ని మరింత లాభసాటి గా మార్చడం అని చెప్తూ, ప్రాకృతిక వ్యవసాయం లో, వ్యవసాయ సంబంధ సాంకేతిక పరిజ్ఞానం లో, ఫూడ్ ప్రోసెసింగ్ సెక్టర్ లో మరింత అధిక పెట్టుబడి ని పెట్టడం అని వివరించారు. 'ఆర్' అనేది రీసైక్లింగ్ యొక్క, చక్రీయ ఆర్థికవ్యవస్థ యొక్క ప్రాధాన్యాన్ని చాటుతుంది. మరి 'పునర్వినియోగం , తక్కువ గా ఉపయోగించడం, రీసైకిల్ ల కోసం కృషి చేయడాన్ని 'ఆర్' చాటిచెప్తుంది. 'టి' అంటే టెక్నాలజీ ని సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రజల వద్ద కు తీసుకు పోవడమే అని అర్థం అని ప్రధాన మంత్రి వివరించారు. డ్రోన్ టెక్నాలజీ వంటి అన్య ఆధునిక సాంకేతిక పరిజ్ఞ?నాన్ని ఇంకాస్త ఎక్కువ సులభం గా ఎలాగ మలచగలమో అనేది ఆలోచించవలసిందంటూ ఆయన ప్రజల ను కోరారు. ఇక 'హెచ్' అంటే - హెల్థ్ కేయర్ అనగా ఆరోగ్య సంరక్షణ అని అర్థం అని ఆయన చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం దేశం లోని ప్రతి జిల్లా లో ఆరోగ్య సంరక్షణ మరియు వైద్య కళాశాల ల వంటి వ్యవస్థ ల నెలకొల్పేందుకు చాలా కృషి చేస్తోంది అని ఆయన చెప్పారు. సభికులు వారి సంస్థ దీనిని ఏ విధం గా ప్రోత్సహించగలదో అనేది ఆలోచించాలి అని విజ్ఞప్తి చేశారు.

# బొగ్గు దిగుమతుల కోసం ఆర్డర్లు ఇవ్వండి - ఆర్.కె.సింగ్

న్యూఢిల్లీ, మే 6:కేంద్ర విద్యుత్ మరియు ఎన్ఆర్ఈ మంత్రి శ్రీ. ఆర్.కె. సింగ్ థర్మల్ పవర్ ప్లాంట్లలో ఉపయోగించే బొగ్గు దిగుమతి స్థితిని సమీక్షించారు. నిన్న జరిగిన వర్చువల్‌గా జరిగిన సమావేశంలో సెక్రటరీ (పవర్) శ్రీ అలోక్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు మరియు జెన్‌కోలు పాల్గొన్నారు.

పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా దేశీయ బొగ్గు సరఫరాలో ఉన్న పరిమితుల దృష్ట్యా థర్మల్ పవర్ ప్లాంట్‌లలో కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను మంత్రి హైలైట్ చేశారు. 2022 మే నెల నుంచే అదనపు బొగ్గు పవర్ ప్లాంట్‌లకు చేరేలా బ్లెండింగ్ ప్రయోజనం కోసం బొగ్గు దిగుమతికి ఆర్డర్లు ఇవ్వాలని రాష్ట్రాలకు సూచించారు. బొగ్గు కంపెనీల నుంచి వచ్చే బొగ్గుకు అనుగుణంగా అన్ని జెన్‌కోలకు దేశీయ బొగ్గును సరఫరా చేస్తామని గౌరవ మంత్రి తెలిపారు. లింకేజ్ బొగ్గుపై భారాన్ని తగ్గించడంలో సహాయపడే బొగ్గు అవసరాలను తీర్చడానికి క్యాప్టివ్ మైన్స్ నుండి ఉత్పత్తిని పెంచాలని ఆయన రాష్ట్రాలకు సూచించారు.

రాష్ట్రాలు తమ పవర్ ప్లాంట్లలో బొగ్గు అవసరాల కొరతను తీర్చడానికి రైల్-కమ్-రోడ్ (ఆర్‌సిఆర్) మోడ్‌లో ఆఫ్-టేక్ చేయడం ద్వారా తమ పవర్ ప్లాంట్‌లకు బొగ్గు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఆర్‌సీఆర్ బొగ్గును ఎత్తివేయని రాష్ట్రాలకు కేటాయింపు రద్దు చేయబడుతుంది మరియు అది ఇతర రాష్ట్రాలకు అందించబడుతుంది . సంబంధిత రాష్ట్రాలు తమ రాష్ట్రాల్లో ఏవైనా కొరత మరియు తత్ఫలితంగా విద్యుత్ కొరతలకు బాధ్యత వహిస్తాయి.

సమావేశంలో సీఈఏ సమర్పించిన డేటా ప్రకారం తమిళనాడు మరియు మహారాష్ట్ర రాష్ట్రాలు బొగ్గు దిగుమతికి ఆర్డర్లు ఇచ్చాయని, పంజాబ్ మరియు గుజరాత్ టెండర్లు ఖరారు దశలో ఉన్నాయని గుర్తించబడింది; మరియు ఇతర రాష్ట్రాలు తమ పవర్ ప్లాంట్లలో సకాలంలో కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవడానికి అదనపు ప్రయత్నాలు చేయవలసి ఉంటుంది.

రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు టెండర్లు జారీ చేసే ప్రక్రియలో ఉన్నాయి. హర్యానా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా మరియు జార్ఖండ్‌లు బొగ్గు దిగుమతికి సంబంధించి ఇంకా టెండర్లు జారీ చేయలేదు లేదా ఎటువంటి ముఖ్యమైన చర్యలు తీసుకోలేదు మరియు వాటి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు సరఫరాను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో ఆర్‌సీఆర్ స్థితిపై కూడా చర్చించారు మరియు కేటాయించిన బొగ్గును తీసుకోవడంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా మరియు ఉత్తరప్రదేశ్‌ల పురోగతి సంతృప్తికరంగా లేదని గమనించబడింది. ఈ బొగ్గును త్వరగా తీసుకోవాలని ఆ రాష్ట్రాలకు సూచించబడింది. లేని పక్షంలో ఈ ఆర్‌సీఆర్ బొగ్గు అవసరమైన ఇతర జెన్‌కోలకు కేటాయించబడుతుంది.

# కోడెలకు పక్కా భవన వసతి ఏర్పాటు చెయ్యాలి...

**-24 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలి.**
**-కోడెల మొక్కుల తోనే కోట్లాది రూపాయలు....**
**- పొల్సాని సుగుణాకర్ రావు, కన్వీనర్ వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి పోరాట సమితి.**



రాజన్న సిరిసిల్ల, మే 6:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని కోడెలకు సరిపడా మేత లేక బక్క చిక్కి పోతున్నాయనే అనే సమాచారం తెలుసుకొని శుక్రవారం వేములవాడ లోనీ తిప్పాపూర్ లో గల గోశాలను వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి పోరాట సమితి ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి పోరాట సమితి కన్వీనర్ పొల్సాని సుగుణాకర్ రావు, స్వామిజీ బ్రహ్మానంద స్వామి, ఇతర ప్రముఖులతో కలిసి సందర్శించారు.స్వామిజీ బ్రహ్మానంద స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్వరమే తగిన ఏర్పాట్లు చేసి కోడెలను కాపాడాలనే పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆలయ ఏ ఈ ఓ హరికిషన్ కు వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి పోరాట సమితి ప్రతినిధులు అందజేయడం జరిగింది అని అన్నారు . ఇందులో భాగంగా వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి పోరాట సమితి కన్వీనర్ పొల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వరస్వామి వేములవాడ కోడె కట్టుట ఆచారం అనాది నుండి వస్తున్నదని చాలా ప్రాముఖ్యత ఉన్న ఆచారమని అన్నారు.

అనేకమంది భక్తులు కోడె కట్టి మొక్కులు, ముడుపు చెల్లించుకు ంటారని. కొందరు వారు పెంచిన కోడెలను దేవస్థానంకి అప్పజెప్పుతుంటారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఈ కోడెల పోషణ జరుగుతూ వస్తున్నది తెలియజేశారు. కానీ దురదృష్టవశాత్తూ కోడెల పోషణ సరిగా జరగక అవి బక్క చిక్కి పోయి చనిపోతూ వస్తున్నవి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా అనేకసార్లు కోడెలు చనిపోవటం, భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది,ఇటీవల కోడెలకు గడ్డి, నీరు సమయానికి అందించలేని కారణంగా కోడెలు బక్క చిక్కి పోతున్నాయనే విషయం అందరికీ తెలిసినదే ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధతో కోడెల పోషణ సక్రమంగా జరుగుట, వాటికి సరైన సమయంలో ఆహారం, నీరు అందించాలని ఆయన అన్నారు. కోడెలకు పక్కా భవన వసతి ఏర్పాటు చేసి 24 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలి. కోడెల మొక్కుల తోనే కోట్లాది రూపాయలు దేవస్థానానికి ఆదాయం వస్తుంది కావున కోడెల ను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 5 ఎకరాల భూమి కొని కోడెల మ్యాత అయిన పచ్చగడ్డిని పెంచాలని, ఎండ తీవ్రత అత్యధికంగా ఉన్న కారణంగా పై చర్యలు వెంటనే చేపట్టాలి, లేనియెడల భక్తుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి పోరాట సమితి జాయింట్ కన్వీనర్ ఎరెడ్డి రాజిరెడ్డి, లింగంపల్లి శంకర్, కన్నె బోయిన ఓదెలు, నాయకులు గాజుల వేణు, కంచర్ల పరశురాములు, గరిపల్లి ప్రభాకర్, పురుషోత్తం రావు, దుర్గం మారుతి, ,గంప జగన్, మేకల కమలాకర్, వి మల్లేశం, కామారపు నరహరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుడి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ నామ నాగేశ్వరరావు..

మహబూబాబాద వే 6: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం గ్రామంలో టీ.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్సీ, తెరాస ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలసి టీ.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు తర్వాత వారిని నరేష్ రెడ్డి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గుడి ప్రతిష్ట లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బిందు సహా పలువురు ప్రజాప్రతినిధులతో కలసి ఎంపీ నామ నాగేశ్వరరావు భోజనం చేశారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, బాణాల వెంకటేశ్వరరావు, నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు, తాళ్లూరి హరీష్ బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా వేములవాడకు చెందిన కొండ దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



రాజన్న సిరిసిల్ల, మే 6:(నేటినిజం ప్రతినిధి):హైదరాబాద్ లోశుక్రవారం జరిగిన రాష్ట్ర మున్నూరు సంఘం సమావేశం జరిగింది .ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా వేములవాడ కి చెందిన కొండ దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఒక గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పదవిలో ఎన్నిక అయినందున వారికి శుభాకాంక్షలు తెలుపుచున్నాము ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ రాబోయే కాలములో ముకస కులాసోదరులు ఆర్థికంగా సామజికంగా విద్యాపరంగా ముందుండాలని అయన అన్నారు .గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కుల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షుడిగా కొండ దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వేములవాడ మండల ప్రజాప్రతినిధులు ,కులబాంధవులు రాష్ట్ర కరాటే అసోసియేషన్ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు .

# నడ్డా ఇవేం వీధి మాటలు-మంత్రి నిరంజన్ రెడ్డి




హైదరాబాద్, మే 6:బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. మహబూబ్ నగర్ వేదికగా ఆయన ఓ వీధి రౌడీలా మాట్లాడారని తీవ్రంగా మండిపడ్డారు. తమ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందంటూ పదే పదే విమర్శలు చేశారని, బీజేపీకి దమ్ముంటే తమ అవినీతిపై దర్యాప్తు చేయాలని మంత్రి సవాల్ విసిరారు. తెలంగాణ మిషన్ భగీరథ, కాళేశ్వరం పథకాలను కేంద్రం పార్లమెంటులో ప్రశంసించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వ్యవసాయం మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం నిజామాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నడ్డాకు సిగ్గు, చీము, నెత్తురు ఉంటే పాలమూరు ఎన్నికల సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపడతాం అన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లుగా కృష్ణాజలాలలో తెలంగాణ వాటా తేల్చకుండా నాన్చుతున్న కేంద్రానికి సిగ్గు, శరం ఉండాలని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును అడుగడుగునా అడ్డుకున్న దుర్మార్గుడు మోడీ అని, తల్లిని చంపి, పిల్లను బతికించారని అక్కసు, ఆక్రోషం కక్కిన మూర్ఖుడు మోడీ అని గుర్తు చేశారు.

నోరు తెరిస్తే ప్రధాని నుండి అందరు బీజేపీ నేతలు అబద్దాలు మాట్లాడుతున్నారని, నల్లధనం తెస్తాం .. ప్రజల అకౌంట్లలో వేస్తామని మోడీ ప్రకటించాడని ఏమైందని మంత్రి ప్రశ్నించారు. 2014, 2019 మేనిఫెస్టోలలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు, కానీ.. రైతుల పెట్టుబడి రెట్టింపు చేశారని ఎద్దేవా చేశారు.

తెలంగాణ రాజకీయ ప్రయోగశాల కాదని, నిన్న నడ్డ, నేడు రాహుల్ లు తెలంగాణ లో అడ్డా వేసినా ఏం కాదని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనను దశాబ్దాలపాటు భరించి ప్రజలు తిప్పికొట్టారని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణలో భవిష్యత్ లేదని స్పష్టం చేశారు. కర్ణాటకలో ప్రజలు ఆదరించకున్నా తుచ్ఛమైన అనైతిక చర్యలకు పాల్పడి ప్రధాని నేతృత్వంలో అధికారం దక్కించుకున్నారని, బీజేపీది తెలంగాణలో తోడు పెండ్లికొడుకు పాత్ర అంటూ మంత్రి నిరంజన్ ఎద్దేవా చేశారు.

# పౌరసత్వం వదులుకున్న 7.5 లక్షల మంది భారతీయులు..ఏయే దేశాలకు వెళ్లారంటే!

న్యూఢిల్లీ, మే 6:2016 నుంచి దాదాపు 7.5 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకోగా అదే సమయంలో 6000 మంది విదేశీయులకు భారత పౌరసత్వం లభించిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. వ్యక్తిగత కారణాలతో భారత పౌరసత్వాన్ని వదులుకున్న వారు దాదాపు 106 దేశాలకు తరలివెళ్లారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాజ్యసభకు అందించిన డేటా వెల్లడించింది.

2016 నుంచి 2021 వరకూ 7,49,765 మంది భారతీయులు పౌరసత్వాన్ని త్యజించగా 2019లోనే అత్యధికంగా 1.44 లక్షల మంది, 2016లో 1.41 లక్షల మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని ఈ గణాంకాలు తెలిపాయి. వీరిలో ఎక్కువమంది అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ దేశాలకు తరలివెళ్లారు. ఈ నాలుగు దేశాలకు వలస వెళ్లిన వారు 82 శాతం వరకూ ఉండటం గమనార్హం.

2017 నుంచి 2.56 లక్షల మంది భారతీయులు అమెరికా వెళ్లేందుకు భారత పౌరసత్వాన్ని వదులుకోగా 91,000 మంది కెనడాకు వెళ్లేందుకు పౌరసత్వాన్ని విడిచిపెట్టారు. ఇక 2017 నుంచి 2021 మధ్య 2174 మంది భారతీయులు పౌరసత్వాన్ని వదులుకుని చైనా వెళ్లారు. ఇక ఇదే సమయంలో 5891 మంది విదేశీయులకు భారత పౌరసత్వం లభించిందని మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించాయి.

ఆహ్వానము
వసీరా కవిత్వ సంకలనం
సెల్ఫీ ఆవిష్కరణ



వేదిక: రవీంద్ర భారతి,
పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్
తేది: 08-05-2022 ఆదివారం
ఉదయం 10గం॥లకు



ఆవిష్కర్త:
కె.శివారెడ్డి,
సరస్వతీ సమ్మాన్ అవార్డు గ్రహీత
ప్రత్యేక అతిథి:
మామిడి హరికృష్ణ,
సంచాలకులు, తెలంగాణ సాంస్కృతిక వ్యవహారాల శాఖ
అధ్యక్షులు:
నందిని సిధారెడ్డి,
తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు
తొలిప్రతి స్వీకారం:
పెమ్మరాజు గోపాలకృష్ణ

వక్తలు
డాక్టర్ కాళ్లకూరి శైలజ
సతీష్ చందర్
ముక్కామల చక్రధర్
సీతారాం
అద్దేపల్లి ప్రభు
ఆప్తవాక్యం
కందుకూరి శ్రీరాములు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.